


APTEL/26/A4813

# శ్రీ వార్త

జాతీయ తెలుగు దినపత్రిక

కొత్త ఆలోచన.. కొత్త వార్త






సంపుటి : 01 సంచిక :61 ఎడిటర్.: కూరేటి సతీష్ పేజిలు : 08, వెల రూ. 2రూ/ మంగళవారం - 08 - సెప్టెంబర్ - 2026

Published From : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## నాయకులు అహంకారానికి దూరంగా ఉండాలి ఎంపీ రామ్మోహన్ నాయుడు


2లో

- నాయకత్వం బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుందన్న రామ్మోహన్
- అభ్యర్థి ప్రవర్తన ఎన్నికల్లో 68.9% ప్రభావం చూపుతుందని వెల్లడి
- ప్రజాప్రతినిధులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచన
- ఎంత ఎదిగినా అహంకారం దగ్గరకు రానీయవద్దని హితవు

# వైసీపీ ఫేక్ ప్రచారాన్ని ఫ్యాక్ట్‌తో తిప్పికొట్టాలి

### వైసీపీది ఉగ్రవాదుల తరహా రాజకీయం.. ఫ్యాక్ట్‌తో కౌంటర్ ఇవ్వండి

- ★ రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరందించి తెలుగు తల్లికి జలహారతి పడతామన్న సీఎం
- ★ సీఎంకు నేతల స్టాండింగ్ ఒవేషన్
- ★ కష్టకాలంలో అండగా నిలిచిన కార్యకర్తలకు సముచిత గౌరవమని హామీ
- ★ టీడీపీ లీడర్‌షిప్ కాన్‌క్లేవ్.. పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం




అమరావతి: రాష్ట్రంలోని పోలవరం సహా అన్ని సాగునీటి ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, ప్రతి ఎకరాకు నీరు అందించి తెలుగుతల్లికి జలహారతి పట్టడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సాగునీటి రంగంపై తాను చేస్తున్న కృషిని గుర్తిస్తూ ప్రతిష్ఠాత్మక 'ఎకనామిక్ టైమ్స్' పత్రిక తనను 'వాటర్ మ్యాన్'గా అభివర్ణించడం మిగతా 2 లో


2లో

## మహిళలపై అనుచితమైన వ్యాఖ్యలు సహించం.. డీఎంకేకు సీఎం విజయ్ వార్నింగ్!

- డీఎంకే ప్రభుత్వంపై సీఎం విజయ్ తీవ్ర అవినీతి ఆరోపణలు
- అసెంబ్లీ సాక్షిగా పాత ఫైళ్లను, కమిషన్ల వివరాలను ప్రస్తావించిన సీఎం
- స్టాలిన్, ఉదయనిధి, సెంథిల్ బాలాజీ పేర్లను పేర్కొంటూ విమర్శలు
- మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- ప్రజల తీర్పును గౌరవించకపోవడంతోనే డీఎంకే ప్రతిపక్షంలో ఉందని వ్యాఖ్య

### స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు..

# కేసీఆర్ క్షమాపణ చెప్పాలి

### తాతా మధు వ్యాఖ్యలపై సీఎం ఆగ్రహం

- ➢ అసెంబ్లీలో సీఎం రేవంత్ డిమాండ్
- ➢ ఎమ్మెల్సీని డిస్మిస్ చేయాలని మండలి ఛైర్మన్‌ను కోరిన వైనం
- ➢ స్పీకర్‌ను గౌరవించడం సభా సంప్రదాయమని వ్యాఖ్య



హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తాతా మధును తక్షణమే చట్టసభ నుంచి డిస్మిస్ చేయాలని శాసనమండలి ఛైర్మన్‌ను కోరారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసనసభలో సోమవారం మిగతా 2 లో


2లో

## అమరావతిపై నాకు అభ్యంతరం లేదు.. మా పార్టీ సీఎం అభ్యర్థి నేను కాదు: విజయసాయిరెడ్డి

ఇష్టమున్నా లేకున్నా అమరావతిని రాజధానిగా అంగీకరించాల్సిందేనన్న విజయసాయి

రెడ్డి, కమ్మ సామాజికవర్గాల వారే సీఎంలుగా ఉండాలా అని ప్రశ్న

తమ పార్టీలో 66 శాతం ప్రాధాన్యత యువతకే ఇస్తానని వెల్లడి


2లో

### తెలంగాణలో మళ్లీ వర్షాలు..

# 20 జిల్లాలకు అలర్ట్ జారీ

తెలంగాణలో మళ్లీ ప్రారంభమైన వర్షాలు

రాష్ట్రంలోని 20 జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరిక

హైదరాబాద్ సహా 6 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

గంటకు 30-40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం

# నెల్లూరులో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కు ఘనస్వాగతం

### స్వర్ణ భారత్ ట్రస్ట్ రజతోత్సవాలకు హాజరైన యూపీ సీఎం యోగి

- నెల్లూరులో ఘన స్వాగతం పలికిన మంత్రులు నారాయణ, సత్యకుమార్
- అక్షర విద్యాలయంలో నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని పరిశీలన
- శిక్షణ పొందుతున్న యువతతో ముఖాముఖి నిర్వహించిన ఆదిత్యానాథ్
- ట్రస్ట్ సేవలను, విద్యాసంస్థల నిర్వహణను ప్రశంసించిన యూపీ సీఎం



నెల్లూరు: ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ సోమవారం నెల్లూరు జిల్లా పర్యటనకు విచ్చేశారు. వెంకటాచలంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్ 25వ వార్షికోత్సవ (రజతోత్సవ) వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు ఆయన మిగతా 2 లో

# తెలంగాణలో కోటి ఓట్ల తొలగింపునకు కుట్ర

### బీజేపీ వ్యతిరేక ఓట్లపై ప్రత్యేక నిఘా ఉందని ఆరోపణ

- ★ కొడంగల్‌లో 81 వేల ఓట్లు అనామలీస్ జాబితాలో ఉన్నాయని వెల్లడి
- ★ 2029లో మోదీ ఓటమికి పునాది అన్న సీఎం
- ★ పేదలు, గిరిజనుల ఓట్లపైనా కుట్ర జరుగుతోందని ఆరోపణ
- ★ లౌకిక శక్తులు ఏకం కావాలని రేవంత్ పిలుపు



హైదరాబాద్: తెలంగాణలో కోటి ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యతిరేక ఓటర్లను గుర్తించేందుకు బీజేపీ ప్రత్యేక ఏజెన్సీలను ఏర్పాటు చేసిందని విమర్శించారు. 2009 నుంచి ఓటింగ్ సరళిని పరిశీలించి బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లు తొలగిస్తున్నారని మిగతా 2 లో

## గ్రామ నిధులు నేరుగా సర్పంచ్‌లకే ఇచ్చేలా కొత్త బిల్లు ప్రవేశపెడుతున్నాం


2లో

ఉప సర్పంచ్‌ల చెక్ పవర్ విధానంలో మార్పులు

▸▸ ఒత్తిళ్లను తట్టుకుని దృఢంగా ఉండాలని సర్పంచ్‌లకు సూచన

హైదరాబాద్ : తెలంగాణలోని సర్పంచ్‌లకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తీపికబురు అందించారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన


2లో

### పన్నులు వసూలు చేయడం

# పవన్‌కు తెలుసు

పేపర్ మిల్లు వ్యవహారంపై స్పందించిన ఎంపీ పురందేశ్వరి

- ▸ పన్ను బకాయిలు మంత్రి పవన్ వసూలు చేస్తారన్న విశ్వాసం
- ▸ యాజమాన్యాలకు సామాజిక బాధ్యత ఉండాలని హితవు
- ▸ నిబంధనలు ఉల్లంఘిస్తే సహించేది లేదని స్పష్టీకరణ

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా కేసీఆర్ భారీ ఉద్యమం

### ముందు రేవంత్ రాజీనామా చేయాలని డిమాండ్

అసెంబ్లీ సమావేశాల తర్వాత రోడ్డెక్కనున్న కేసీఆర్.. భారీ ప్రజా ఉద్యమానికి పిలుపు

కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులపై నిర్లక్ష్యమే ప్రధాన కారణమన్న హరీశ్ రావు



హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ సిద్ధమైంది. ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల తర్వాత, కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి మిగతా 2 లో

## పింఛన్ల దరఖాస్తుల స్వీకరణలో నిర్లక్ష్యం వద్దు.....
## డివిజనల్ డెవలప్మెంట్ అధికారి స్వర్ణలత



పామర్రు శ్రీ వార్త న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన పింఛన్ల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియలో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డివిజనల్ డెవలప్మెంట్ ఉన్నతాధికారి టి.స్వర్ణలత ఆదేశించారు. సోమవారం ఆమె మాట్లాడుతూ, సచివాలయాలకు వస్తున్న అర్హులైన ఏ ఒక్క లబ్ధిదారుడు ఇబ్బంది పడకుండా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా సచివాలయాలలో సాంకేతిక విభాగాలను పర్యవేక్షించే డిజిటల్ అసిస్టెంట్లతో పాటు, వెల్ఫేర్ అసిస్టెంట్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డేటా ఎంట్రీ, డాక్యుమెంట్ల అప్‌లోడింగ్ ప్రక్రియలో ఎలాంటి లూప్‌హోల్స్ లేకుండా, సాంకేతిక సమస్యలు తలెత్తకుండా పక్కాగా ఆన్‌లైన్ చేయాలని ఆదేశించారు. అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగుల నుండి దరఖాస్తులు స్వీకరించే సమయంలో క్షేత్రస్థాయి సిబ్బంది జాప్యం చేయకుండా త్వరితగతిన ప్రక్రియను ముగించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని మేడమ్ హెచ్చరించారు. కార్యక్రమంలో డివిజన్లోని అన్ని మండలాలకు చెందిన ఎంపీడీవోలు డిప్యూటీ ఎంపీడీవోలు పంచాయతీ విస్తరణ అధికారులు గ్రామ సచివాలయ ఉద్యోగులు ఈ కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.

### : కానూరు పీఏసీఎస్ మహాజన సభ
## 459 మంది రైతులకు రూ.5.36 లక్షల వడ్డీ రాయితీ చెక్కుల పంపిణీ
ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్‌కానూరు ప్యాక్స్ నందు ఆదివారం నిర్వహించిన మహాజన సభలో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని 459 మంది రైతులకు 3% వడ్డీ రాయితీ కింద రూ.5,36,780 చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘ నూతన భవన నిర్మాణం, 2025-26 సంవత్సర లాభనష్టాలు, వాయిదా మీరిన బకాయిలపై తీసుకోవాల్సిన లీగల్ చర్యలపై చర్చించారు. రైతులకు కౌలు కార్డులను అందజేశారు. సొసైటీ ప్రెసిడెంట్ గోపు ప్రతాప్ నరేష్ కుమార్ మాట్లాడుతూ, తాను ఛార్జ్ తీసుకున్న 13 నెలల్లో 50 మంది రైతులకు రూ.2.50 కోట్ల కొత్త రుణాలు మంజూరు చేయడం, ఓవర్ డ్యూ బకాయిలు 16 మంది నుంచి రూ.6.70 లక్షలు వసూలు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు దివి మహేష్, చెక్కా నాగరాజు, సెక్రటరీ అడపా శ్రీనివాసరావు, వీఆర్వో చలమలశెట్టి దాసు, వీ ఏ ఏ కే.స్వామి, రైతులు పీత రఘురాములు, గణపాబత్తుల చూడామణి, జొన్నల నాగమల్లేశ్వరరావు, గమిడి రంగారావు, సిద్దిరెడ్డి పాండురంగారావు, గోపు వెంకటరమణ తదితరులు సహా 150 మంది సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సచివాలయాల్లో పనిచేయని
## కంప్యూటర్లతో పింఛన్ల దరఖాస్తులు స్వీకరణలో అవరోధం



పామర్రు శ్రీ వార్త న్యూస్ సాక్షాత్తు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో జాయింట్ కలెక్టర్ నవీన్ సమక్షంలో సచివాలయానికి వెంటనే కంప్యూటర్ కొనాలని ఆదేశించిన పెడచెవిని పెట్టిన కార్యదర్శి. నాలుగు నెలల నుంచి సచివాలయాలకు ఇంటర్నెట్ సదుపాయం స్టేషనరీ లేక ఇబ్బందులురాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణకు ప్రారంభం రోజున నియోజవర్గ కేంద్రమైన పామర్రు పట్టణంలోని సచివాలయాల్లో నెలకొన్న ఇబ్బందులపై వచ్చిన కథనానికి ఎమ్మెల్యేవర్ల కుమార్ రాజా ఆదేశాలకు అనుగుణంగా,ప్రభుత్వశీ నియమించిన వ్యక్తిగత సహాయకుడు నాగార్జున కార్యాలయల్లో నెలకొన్న పరిస్థితులను నమోదు చేసుకున్నారు. ఐదు సచివాలయాల్లో కనీసం (వైట్ పేపర్లు) స్టేషనరీ గాని ఇంటర్నెట్ సౌకర్యాలు పనిచేయకపోవటాన్ని వారు గుర్తించారు. ప్రజలకు సేవలు అందించడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఉన్నతాధికా ఆదేశాలను పాటించాలని సూచించారు. కార్యదర్శి నిర్లక్ష్య ధోరణి విడనాడాలని ఇతర పార్టీ నేతల నుంచి వినవస్తున్నాయి. కార్యక్రమంలో టిడిపి ద్వితీయ శ్రేణి నాయకులు పాల్గొన్నారు.

## పెడనలో జ్వర సర్వే, యాంటీ లార్వా
## సర్వే నిర్వహించిన వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది



పెడన శ్రీ వార్త న్యూస్ పెడన యు పి హెచ్ సి పరిధిలోని గాంధీ నగర్ సచివాలయం సమీపంలోని డి.టి.పాలెం ఏరియాలో ఆదివారం వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఫీవర్ సర్వే, యాంటీ లార్వా సర్వే, హెల్త్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ భట్రాజు సూరిబాబు, హెల్త్ అసిస్టెంట్ సతీష్ బాబు, ఏఎన్ఎం లు వసంత కుమారి, రాజేశ్వరి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. ప్రజలకు దోమల నివారణ, పరిసరాల పరిశుభ్రత, జ్వరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

## బొర్రా సాంబశివరావు కుమారుడి
## రిసెప్షన్ కు హాజరైన బందరు యాదవ సంఘం నేతలు



మచిలీపట్నం,శ్రీవార్త న్యూస్‌బొర్రా సాంబశివరావు (రాధా) కుమారుడి రిసెప్షన్ వేడుకకు బందరు నియోజకవర్గ యాదవ సేవా సంఘం నాయకులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా బందరు నియోజకవర్గ యాదవ సేవా సంఘం నాయకులు బొర్రా రాధా, పల్లపాటి చినబాబు తదితరులు నూతన వధూవరులకు భగవద్గీతను అందజేసి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆరేపు లక్ష్మణ్ కుమార్, సంద్రం సూర్య ప్రకాష్, ఎంపరాల సత్యనారాయణ, తోట నాంచారయ్య, బోయిన అంతర్వేది, నీలపాల రామకృష్ణ, గౌరిపర్తి గోవిందరాజులు, దేవన బోయిన రామాంజనేయులు, బోయిన రమేష్, చేబోయిన నాగబాబు తదితర యాదవ పెద్దలు పాల్గొన్నారు.

## అధికారుల ఆదేశాలతో యుద్ధ ప్రాతిపదికన మూడో
## సచివాలయానికి కంప్యూటర్ అందించిన కార్యదర్శి..



పామర్రు:శ్రీ వార్త న్యూస్ అర్హత గల వారి పింఛన్లు దరఖాస్తుల స్వీకరణకు ఆన్లైన్ చేసేందుకు కంప్యూటర్, ఇంటర్నెట్ లేక సౌకర్యం లేక ఖాళీగా ఉన్నా 3వ గ్రామ సచివాలయం కు ఉన్నతాధికారులకు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులతో గత నాలుగు నెలల నుంచి కంప్యూటర్ లేక సిబ్బంది సేవలు అందించలేక పోవడం కూడా గ్రహించి వెంటనే మూడో సంచాలయం కి మండల ఎంపీడీవో కాంద్రు జ్యోతి డిప్యూటీ ఎంపీడీవో బొమ్మసాని వెంకట సుబ్బారావు ఆదేశాలు మేరకు యుద్ధ ప్రాతిపదికన కంప్యూటర్ ని అందించిచారు. దాంతో సాయంత్రం నాలుగు గంటల నుంచి సిబ్బంది ప్రజలకు సేవలు అందించడం ప్రారంభించారు. ఒక్కో సచివాలయానికి రెండేసి కంప్యూటర్లు ఉండవలసి ఉండగా కనీసం మూడో సచలంలో ఒక కంప్యూటర్ కూడా లేకపోవడాన్ని గుర్తించారు. ప్రజలు సేవలు అందించే పంచాయతీ కార్యదర్శులు లక్షలాది రూపాయలు జీతాలుగా తీసుకుని వారు ప్రజా సమస్యలు పట్టించుకోకపోవడం ఏమిటని పలువురు మేధావులు విమర్శించారు. ఎట్టకేలకు నాలుగు నెలల నుంచి లేని కంప్యూటర్ అందించడంతో సేవలందించడం నిమగ్నమైన సిబ్బందితో సచివాలయం కళకళలాడింది.

## మీడియాతో మాట్లాడుతున్న లకనం
## అధికారులుఅందుబాటులో ఉండాలి




అవనిగడ్డ సెప్టెంబర్ 7 శ్రీ వార్త ఎన్టీఆర్ భరోసా పెన్షన్లుకు దరఖాస్తుచేసుకునేందుకు అవసరమయే పత్రాలు వివిధ కేటగిరీల పేదలు సత్వరం పొందేందుకు వీలుగా అన్ని శాఖల అధికారులు వారివారి కార్యాలయాలలో అందు బాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షుడు లకనం నాగాంజనేయులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన అవనిగడ్డ లో మత్స్యశాఖ కార్యాలయం వద్ద విలేఖర్లతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లుకు కొత్తగా దరఖాస్తులు స్వీకరణకు సెప్టెంబరు 7 నుంచి 16 వతేది వరకు సమయమిస్తూ ప్రకటన విడుదల చేసిన నేపథ్యంలో అర్హులకు సంబంధించిన కుల, ఆదాయ ధృవీకరణతో పాటు మత్స్య, గీత,చేనేత కార్మికులు వృత్తికి సంబంధించిన పత్రాలు సమర్పించాల్సి ఉందన్నారు. ఈ నెల 12,13,14 ప్రభుత్వ కార్యాలయలకు శెలవు దినాలు కావడం వలన పేద వర్గాల ప్రజలు ఇబ్బంది పడకుండా ఈ నెల 16 వరకు అధికారులు కార్యాలయాలలో ఉండేలా చర్యలు తీసుకోవాలని లకనం ప్రభుత్వాన్ని కోరారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయం పాల్గొన్న విక్కుర్తి
## టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా లీడర్‌షిప్ కాంక్లేవ్
లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో పాల్గొన్న సీఎం చంద్రబాబు, నారా లోకేష్



అవనిగడ్డ సెప్టెంబర్ 7 శ్రీ వార్త పార్టీ బలోపేతం, సమర్థవంతమైన పాలనపై లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో చర్చలిటీడీపీ లీడర్‌షిప్ కాంక్లేవ్‌కు హాజరైన అవనిగడ్డ టీడీపీ ఇంచార్జ్ విక్కుర్తిమంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ప్రతినిధులతో టీడీపీ లీడర్‌షిప్ కాంక్లేవ్‌తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో లీడర్‌షిప్ కాంక్లేవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుతో పాటు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పాల్గొన్నారు. పార్టీ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయడం, ప్రజలకు మరింత సమర్థవంతమైన పాలన అందించడం, పార్టీ శ్రేణులను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లడం వంటి అంశాలపై కాంక్లేవ్‌లో చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు,ఎమ్మెల్యేలు,నియోజకవర్గ ఇంచార్జులు,పార్టీ ప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. పార్టీ నాయకత్వం సూచనలు, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడం, కార్యకర్తలతో సమన్వయం పెంచుకోవడం వంటి అంశాలపై నాయకులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

## గీతా పారాయణం చేస్తున్న భక్తులు
## సామూహిక భగవద్గీత పారాయణం



అవనిగడ్డ సెప్టెంబర్ 7 శ్రీ వార్త గీతా మందిరంలో శ్రావణ బహుళ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం సామూహిక పారాయణము చేశారు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం సామూహికంగా చేయగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు మందిర వ్యవస్థాపక ధర్మకర్త వై శ్రీహరిబాబు పర్యవేక్షణలో కార్యక్రమాలు జరగకగా అరుణకుమారి భక్తులకు ఉచితంగా భగవద్గీత గ్రంథాలను పంపిణీ చేశారు చివరగా అర్చక స్వాములు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## మాట్లాడుతున్న ఎమ్మెల్యే మండలి
## దళారులను నమ్మి మోసపోవద్దు



అవనిగడ్డ సెప్టెంబర్ 7 శ్రీ వార్త దళారులను నమ్మవద్దు-నేరుగా దరఖాస్తు చేయండి అని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పిలుపునిచ్చారు సోమవారం ఆయన మీడియాతోమాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన పింఛన్లను మంజూరు చేస్తున్న నేపథ్యంలో దరఖాస్తుదారులు ఎవరూ కూడా దళారులను నమ్మవద్దని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకమునకు అర్హులైన దరఖాస్తుదారులు తమ వద్ద ఉన్న అన్ని ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, రైస్ కార్డు జిరాక్సులతో నేరుగా తమ గ్రామ పంచాయతీ కార్యాలయంలో, గ్రామ సచివాలయ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

## మీడియాతో మాట్లాడుతున్న
## యువనేత యువ న్యాయవాది గౌతమ్
## అవనిగడ్డ నియోజకవర్గ ప్రజలందరికీ గౌతమ్ సూచన



అవనిగడ్డ సెప్టెంబర్ 7 శ్రీ వార్త ఇకపై పోలీసుల అక్రమ చర్యలకు నియోజకవర్గ ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని యువనేత యువ న్యాయవాది గౌతం అన్నారు. ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ అనవసరమైన ఒత్తిళ్లు, లంచాల డిమాండ్లు, బెదిరింపులు, అసభ్య పదజాలం, దుర్భాషలు, అక్రమ నిర్బంధాలు, అక్రమ అరెస్టులు, దాడులు, భయపెట్టడం లేదా చట్టవిరుద్ధమైన ఇతర చర్యలకు పాల్పడితే --- ప్రజలు ఇకపై భయపడాల్సిన అవసరం లేదని గౌతమ్ తెలిపారు. మీరు ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా, ఏ వర్గానికి చెందిన వారైనా, ఏ సిద్ధాంతాన్ని నమ్మేవారైనా తనకు పట్టింపులు లేవని, ఒక సామాన్య పౌరులుగా మీ హక్కుల కోసం నిలబడుతున్నప్పుడు మీపై పోలీసుల ద్వారా అన్యాయం జరిగితే, మీ గొంతుకై ఎదిరించి నిలబడటానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని గౌతం స్పష్టం చేశారు. ఖాకీ వేసుకున్నంత మాత్రాన పోలీసులకు అన్నిటిపై అతీతమైన అధికారాలు వుండవని, పోలీసులకు చట్టం ఎంత వర్తిస్తుందో సామాన్య పౌరులకూ అంతే వర్తిస్తుందని, అన్ని వేళలా తన కార్యాలయం ఫోను నంబర్ 7207242434 ఎల్లప్పుడూ పనిచేస్తూనే ఉంటుందని, పోలీసు బాధితులుగా మారాల్సిన అవసరం లేదని, తన ఇంటి తలుపులు ఎప్పుడైనా ఎవ్వరైనా తట్ట వచ్చని గౌతమ్ చెప్పారు

## చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మండలి
## పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత
అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



అవనిగడ్డ సెప్టెంబర్ 7 శ్రీ వార్త పేదల వైద్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. సోమవారం సాయంత్రం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 99మంది నిరుపేద లబ్ధిదారులకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.90,49,677లు ఆర్థిక సహాయం మంజూరయ్యాయి. వీటిలో 34మందికి ఇప్పటికే రూ.57,13,167లు ఎల్ఓసీలు అందచేశారు. 65మందికి రూ.33,36,510లు మెడికల్ బిల్లుల రీ-ఎంబర్సుమెంట్ చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నిరుపేదల వైద్య అవసరాలను తీర్చేందుకు ఉదారంగా స్పందిస్తూ తమ కార్యాలయం ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం కోసం పంపే దరఖాస్తులను సాధ్యమైనంత వేగంగా పరిష్కరిస్తూ ఆర్థిక సహాయం అందిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదల వైద్య అవసరాలు తీర్చటంలో పార్టీలకు అతీతంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## డ్రైనేజీ తవ్వుతున్న పంచాయతీ సిబ్బంది
## డిపిఓ ఆదేశాల మేరకు మురుగు కాలువలు తవ్వకం




అవనిగడ్డ సెప్టెంబర్ 7 శ్రీ వార్త గత మూడు నెలలుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతున్న వంటకాలవ శుద్ధి క్లీన్ అండ్ గ్రీన్ గుర్రప్పు చెరువు మొక్కలు నాటే కార్యక్రమాల్లో భాగంగా శనివారం జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి విచ్చేసి రెడ్ క్రాస్ సభ్యులను అభినందించి సభ్యులు నిర్వహించిన కార్యక్రమాలను పరిశీలించారు ఈ సందర్భంగా క్రాస్ సభ్యులు అవనిగడ్డను పట్టిపీడిస్తున్న డ్రైనేజీ సమస్య సొంత బజారులో కోటి 70 లక్షలతో నిర్మించబడిన వాటర్ ట్యాంకు ఫిల్టర్ బెడ్లు మరమ్మత్తులు అవనిగడ్డ లోని అన్ని చెరువులను పూర్తిస్థాయిలో నింపటం వంటి పనులను డిపిఓ దృష్టికి తీసుకువచ్చారు ఆమె వెంటనే స్పందించి ప్రత్యేక అధికారి అవనిగడ్డ శ్రీనివాసరావుకు పంచాయతీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు లకు పనులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు సోమవారం చల్లపల్లిలో డ్రైనేజీలు తొవ్వే సీల్ట్ క్లీనింగ్ మిషన్ తీసుకువచ్చి రెండవ వార్డులోని డ్రైనేజీ లలో సీల్ట్ తొలగించారు రాజనాల వీరబాబు సామర్ల మల్లికార్జునరావు కొండవీటి కిషోర్ బాబు ఆది రామ్మోహన్ రావు కోడూరు శ్రీనివాసరావు భోగాది సుబ్రహ్మణ్యేశ్వర రావు పంచాయతీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు లతోపాటు పలువురు పనులను పర్యవేక్షించారు.

## దివంగత కూనపరెడ్డి
## నాని బాబుకు ప్రముఖుల ఘన నివాళులు
మంచితనం, మానవతా విలువలు, సేవా దృక్పథం స్ఫూర్తిదాయకం



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ మాజీ ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్, ప్రముఖ న్యాయవాది దివంగత కూనపరెడ్డి లక్ష్మీ వీర శివ సత్యప్రసాద్ (నాని బాబు)కు పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు. సోమవారం మచిలీపట్నంలోని శుభం కన్వెన్షన్ హాల్‌లో నాని బాబు పెద్దకర్మ, సంస్మరణ సభను కుటుంబ సభ్యులు శ్రద్ధాసక్తులతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర ప్రముఖులు, న్యాయవాదులు, ప్రజా సంఘాల నాయకులు, అభిమానులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై నాని బాబు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, నాని బాబు ఎల్లప్పుడూ సమాజ హితాన్ని కోరుతూ సామాన్యుల పక్షాన నిలిచారని కొనియాడారు. తన వాదనా పటిమతో న్యాయ సేవలు అందిస్తూ, న్యాయదేవత గర్వపడేలా తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తించారని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రత్యర్థి వాదనలో న్యాయం ఉందని భావిస్తే, అది తన వాదనకు భిన్నమైనదైనా అంగీకరించే విశాల హృదయం ఆయన సొంతమని గుర్తుచేశారు. న్యాయవాద వృత్తిలోకి కొత్తగా అడుగుపెట్టిన యువ న్యాయవాదులను ప్రోత్సహిస్తూ, వారికి అండగా నిలిచి, వెన్నుతట్టి ముందుకు నడిపించిన మనసున్న వ్యక్తి నాని బాబు అని పలువురు కొనియాడారు. ఆయన మంచితనం, మానవతా విలువలు, సేవా దృక్పథం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. నాని బాబు భౌతికంగా దూరం కావడం ఆయన కుటుంబానికే కాకుండా న్యాయవాద సమాజానికి, ఆయనను అభిమానించే ప్రతి ఒక్కరికీ తీరని లోటని పేర్కొన్నారు. అయితే ఆయన జీవించిన విధానం, అందించిన సేవలు, చూపిన మానవతా విలువలు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ప్రముఖుల నివాళిఈ కార్యక్రమంలో ప్రముఖ అభ్యుదయ కవి, సాహితీ విమర్శకులు సవరం వెంకటేశ్వరరావు, జనసేన నాయకుడు బండి రామకృష్ణ, వైసీపీ నేత పేర్ని కృష్ణమూర్తి (కిట్టు), ప్రముఖ న్యాయవాదులు సాయి మోహన్, కూనపరెడ్డి శ్రీనివాస్, మండలి దుర్గాప్రసాద్, మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తుంగల హరిబాబు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు బూరగడ్డ అశోక్,కొండవీటి ఈశ్వరరావు, వడ్డీ సునీత, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వర్జిల్ కుమార్, పరుచూరి బాబు, రమణయ్య, తోట రమేష్ (దొరబాబు), బండి సత్యనారాయణ, వైసీపీ నేత నోబుల్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా), న్యూఢిల్లీ సంఘ ఉపాధ్యక్షుడు బడే ప్రభాకర్, సీనియర్ జర్నలిస్టులు జాన్సన్ జాకబ్, అంబటి శేషుబాబు తదితరులు పాల్గొన్నారు. వీరంతా నాని బాబు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం ఆయన సతీమణి కూనపరెడ్డి శేషుకుమారి, సోదరుడు మాధవ్, కుమార్తె దీప్తిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సోదరుడు మాధవ్ అక్షర--స్వర నివాళిసంస్మరణ సభలో నాని బాబు సోదరుడు మాధవ్ తన సోదరుడి జ్ఞాపకాలను స్మరిస్తూ రచించిన గేయాన్ని ఆవిష్కరించారు. ఆ గేయానికి మిత్రుడు గోపాల్ స్వరాన్ని సమకూర్చారు. ఈ అక్షర--స్వర నివాళి సభకు హాజరైన వారిని భావోద్వేగానికి గురిచేసింది.

## హజ్ యాత్రికుల విమాన చార్జీలు తగ్గించాలని వినతి



విజయవాడ, సెప్టెంబర్ 7, శ్రీ వార్త న్యూస్:హజ్ యాత్రికుల ప్రయోజనాల కోసం కేంద్ర మంత్రికి వినతిపత్రంఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ యాత్రికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ ఏర్పాటు చేయడంతో పాటు, హజ్ యాత్రకు సంబంధించిన విమాన ఛార్జీలను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాజీ షేక్ హసన్ బాషా , కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హజ్ యాత్రికులు ఎదుర్కొంటున్న అధిక విమాన ఛార్జీల భారం, విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ అవసరం, ప్రయాణ సౌకర్యాలు తదితర అంశాలను మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత అంశాలపై వినతిపత్రాన్ని అందజేశారు. విజయవాడ నుంచి హజ్ యాత్రికులకు ఎంబార్కేషన్ సౌకర్యం కల్పించడం ద్వారా ప్రయాణ సమయం, ఖర్చు తగ్గడంతో పాటు రాష్ట్రంలోని హజ్ యాత్రికులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని హాజీ షేక్ హసన్ బాషా వివరించారు. ఆంధ్రప్రదేశ్ హజ్ యాత్రికుల సంక్షేమం, సౌకర్యాల కోసం రాష్ట్ర హజ్ కమిటీ నిరంతరం కృషి చేస్తుందని హాజీ షేక్ హసన్ బాషా తెలిపారు.

## కైకలూరు సమన్వయకర్త కొత్త
## నాగేంద్రబాబును కలిసిన మార్కెట్ చైర్మన్ కుంచె నాని



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్‌కైకలూరు నియోజకవర్గ సమన్వయకర్తగా నియమితులైన కొత్త నాగేంద్రబాబును మచిలీపట్నం మార్కెట్ చైర్మన్ కుంచె నాని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం ఆయన కార్యాలయంలో నాగేంద్రబాబును కలిసిన సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని, చంద్రబాబు ఆలోచనలను, పార్టీని ముందుకు తీసుకెళ్లే దిశగా పని చేయాలని కోరారు.

## విద్యా సంస్కరణల స్ఫూర్తికి 'శిక్షా రత్న' కిరీటం

### బాల అకాడమీ ప్రిన్సిపాల్ శ్రీమతి మాధవీలత గారికి ప్రతిష్ఠాత్మక పురస్కారం




నంద్యాల హైదరాబాద్: విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతూ, విద్యారంగంలో నూతన సంస్కరణలకు శ్రీకారం చుడుతూ, పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న బాల అకాడమీ ప్రిన్సిపాల్ శ్రీమతి మాధవీలత గారికి ప్రతిష్ఠాత్మక 'శిక్షా రత్న అవార్డు--2026 లభించింది. ఉపాధ్యాయ దినోత్సవం--2026 సందర్భంగా హరి యూనివర్సిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రీమతి మాధవీలత గారిని విద్యారంగంలో ఆమె అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారంతో ఘనంగా సత్కరించారు. విద్యారంగంలో విశేష సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళు మరియు విద్యా రంగంలో నూతన మార్పులకు కృషి చేస్తున్న విద్యావేత్తలను గుర్తించి అందించే ఈ పురస్కారం మాధవీలత గారికి దక్కడం బాల అకాడమీకి గర్వకారణంగా నిలిచింది. విద్యను కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం చేయకుండా, విద్యార్థుల్లో ప్రతిభ, సృజనాత్మకత, క్రమశిక్షణ, విలువలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించేలా నూతన ఆలోచనలను అమలు చేస్తూ ఆమె పాఠశాల ప్రగతికి విశేషంగా కృషి చేస్తున్నారు. విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా పలు విద్యా, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీమతి మాధవీలత గారు మాట్లాడుతూ, "ఈ అవార్డు నా వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదు... బాల అకాడమీ కుటుంబంలోని ప్రతి ఉపాధ్యాయుడు, విద్యార్థి, తల్లిదండ్రుల సమిష్టి కృషికి దక్కిన గుర్తింపు" అని పేర్కొన్నారు. ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. "ఒక మంచి విద్యార్థిని తీర్చిదిద్దడం అంటే ఒక మంచి భవిష్యత్తును నిర్మించడం" అనే స్ఫూర్తితో పనిచేస్తున్న మాధవీలత గారికి శిక్షా రత్న పురస్కారం లభించడం పట్ల బాల అకాడమీ యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారం బాల అకాడమీ విద్యా ప్రస్థానంలో మరో మైలురాయిగా నిలిచిందని, మాధవీలత గారు సాధించిన ఈ ఘనత విద్యా రంగంలో మరింత ఉత్తేజంతో ముందుకు సాగేందుకు స్ఫూర్తినిస్తుందని వారు పేర్కొన్నారు.

## నంద్యాల నూతనంగా ఏర్పడిన 52 వార్డులలో కౌన్సిలర్ అభ్యర్థులను పోటీకి సిద్ధం చేస్తున్న గోళ్ళ రాజేష్





నంద్యాల: ప్రజా సమస్యలపై నిజాయితీగా పోరాడి నిబద్ధతతో తమ వార్డులలో అభివృద్ధి చేస్తామనే అభ్యర్థులకు పెద్దపీట వేయనున్న గోళ్ళ రాజేష్.. నంద్యాలలో గతంలో మునుపెన్నడూ లేని విధంగా ప్రజలకొరకు మరికొన్ని నూతన కొత్త, కొత్త పథకాలను రూపొందించి కార్యరూపం దాల్చనున్న గోళ్ళ రాజేష్.. ఇప్పటికే ఎన్నో సంక్షేమ పథకాలు,ఆర్థిక సహాయ" సహకారాలు దేవస్థానాలు,చర్చిలు, మసీదులకు లక్షలాది రూపాయలు ఆర్థిక సహకారం చేసారు.. గోళ్ళ రాజేష్.. నంద్యాల నియోజకవర్గ ప్రజలందరికీ నంద్యాల వాసి అయిన ప్రముఖ వ్యాపారవేత,సామాజికవేత్త కేవలం పేర్లకు మాత్రమే పరిమితమైపోలేదు పేరుకు తగ్గట్టుగానే లక్షలాది రూపాయలు దాదాపు గడచిన సంవత్సరం 8 నెలలకు పైగా పేద,బడుగు, బలహీనవర్గాల కోసం కొత్త, కొత్త సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఒక్క రూపాయికే ప్లేట్ చపాతి,ఒక రూపాయికే రుచికరమైన భోజనం, అందిస్తూ ప్రతిరోజు దాదాపు 1600 మందికి కడుపు నింపుతున్నారు గోళ్ళ రాజేష్ అంతేకాకుండా గతంలో మోంద తుఫాన్ వల్ల నష్టపోయిన కౌలు రైతులను ఆర్థిక ఆదుకున్నారు నిరుద్యోగ విద్యార్థులకు ప్రతి నెల రెండువేల రూపాయలు నిరుద్యోగ వికాస భృతి ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నారు. ప్రతి నెల పేద,బడుగు,బలహీన వర్గాల వారికి దీర్ఘకాలిక వ్యాధులకు ప్రతినెల 2000 రూపాయల ఉచిత మెడికల్ టాబ్లెట్ ద్వారా ప్రతినెల లక్షలాది రూపాయలు వెచ్చిస్తూ వారి ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తూ పేద ప్రజలందరి దీవెనలు అందుకుంటున్నారు గోళ్ళ రాజేష్. వడ్డీలకు తెచ్చి సొంత వ్యాపారాలు నిర్వహించుకుంటున్న వ్యాపారస్తులు ఒకవైపు వడ్డీ చెల్లించుకుంటూ మరోవైపు వ్యాపారం లేక వడ్డీలు చెల్లించలేక కుటుంబాన్ని భారాంగా పోషించుకుంటూ ఇబ్బంది పడుతున్న కొంతమంది వ్యాపారస్తుల మొర విని వారి కష్టాన్ని గుర్తించి వారికి వడ్డీ లేని రుణాలు పథకాన్ని కూడా అమలు చేశారు ఇప్పటికే రెండున్నర లక్షల రూపాయలు వడ్డీ లేని రుణాల అందించారు గోళ్ళ రాజేష్. నంద్యాల నియోజకవర్గంలో మునిపెన్నడు లేని విధంగా ఒకవైపు ప్రభుత్వానికి మరో వైపు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వాల నుండి వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువయ్యేలా ప్రజల కష్టాలను ప్రభుత్వాలకు తెలియజేసే విధంగా నిరంతరం కష్టపడుతున్న అర్హులైన జర్నలిస్టులను గుర్తించి వారికి ప్రతి నెల 1500/- రూపాయలు పింఛన్ రూపంలో అందిస్తున్న ఒకే ఒక ఏకైక వ్యక్తి గోళ్ళ రాజేష్..

ఇప్పటికే నాలుగు విడతలు పూర్తి చేసుకున్నందుకు అతి త్వరలోనే ఐదో విడత కూడా ప్రారంభించబోతున్నామని తెలియజేసేందుకు సంతోషిస్తున్నాము.. అందులో భాగంగా నంద్యాల నియోజకవర్గంలో కొంతమంది రాజకీయ మేధావులు,పెద్దలు, పుర ప్రముఖులు,గోళ్ళ రాజేష్ మేలుకోరుకొనే వారు, సన్నిహితులు,స్నేహితులు వివిధ వర్గాల వారు దగ్గర దగ్గర రెండు సంవత్సరాల నుండి నంద్యాల నియోజకవర్గులో గోళ్ళ రాజేష్ నియోజకవర్గంలో చేస్తున్న పలు సేవా కార్యక్రమాలు,సంక్షేమ పథకాలు,ఆర్థిక సహాయ సహకారాలు,దేవస్థానాలకు, మసీదులకు,చర్చిల అభివృద్ధికి పెద్ద స్థాయిలో మునుపెన్నడూ ఎవరూ చేయని విదంగా లక్షలాది రూపాయలు వెచ్చిస్తూ చ్చిస్తూ కుల,మత భేదాభిప్రాయాలు ఏవి తనకు లేవని రుజువు చేసుకుంటూ నంద్యాల నియోజకవర్గంలో నూతన ప్రభంజనం సృష్టిస్తున్న గోళ్ళ రాజేష్ ను పలువురు అభినందిస్తూ రాజకీయంగా ముందుకు రావాలని అందులో భాగంగా నంద్యాల నియోజకవర్గంలో త్వరలో నిర్వహించబోవు స్థానిక సంస్థల కౌన్సిలర్ ఎన్నికలలో తమ అభ్యర్థులను బరిలోకి దింపి మరియు నిజమైన వార్డులలో సేవ చేసే కౌన్సిలర్ల అభ్యర్థులకు మద్దతునిచ్చి వారి గెలుపులో భాగస్వామ్యం చేసి నంద్యాల నియోజకవర్గ పట్టణ అభివృద్ధి కార్యక్రమాలకు రూపుదిద్దుకునేలా నంద్యాల నియోజకవర్గం అభివృద్ధి బాటలో బావుట ఎగురవేశాలని గతంలో ఎన్నడు లేని నంద్యాల నియోజకవర్గం అభివృద్ధి పనులు చేసి చూపియాలని అది కేవలం గోళ్ళ రాజేష్ ద్వారానే ఖచ్చితంగా అమలు అవుతాయని భావించి గోళ్ళ రాజేష్ కు తమ వంతు పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చిన నంద్యాల పుర ప్రముఖులకు పెద్దలకు రాజకీయ మేధావులకు గోలరాజ శ్రేయోభిలాషులకు అందరికీ కూడా మరొకసారి కృతజ్ఞతలు మనస్ఫూర్తిగా

ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము..

గోళ్ళ రాజేష్ తరపున నంద్యాల నియోజకవర్గం లో 52 వార్డులకు త్వరలో నిర్వహించబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థులు..

### చైర్‌పర్సన్ అభ్యర్థిగా నూర్ భాషా పేరు ప్రకటన

15వ వార్డు నుంచి వినయ్ కుమార్, 36వ వార్డు నుంచి నాగన్న, 13వ వార్డు నుంచి లక్ష్మీదేవి, 19వ వార్డు నుంచి వహీదా బేగం, 11వ వార్డు నుంచి శ్రీనివాస్, 5వార్డు షేక్ ఫారుక్, 9వ వార్డు నుంచి సుధీర్ కుమార్, 34వ వార్డు నుంచి ఎలిశెట్టి మురళి హాజి సలాం.. రాజశేఖర్ ,సుమంత్, రాహేలమ్మ, రాజకుమారి , షేక్.హుసేన్, కిరణ్ కుమార్, మదిన్ షా వలి, ప్రస్తుతం పోటీకి సిద్ధంగా ఉంటూ నిష్పక్షపాతంగా కేవలం ప్రజాసేవ కోసమే ముందుకు వచ్చిన అభ్యర్థుల జాబితా రాబోవు కాలంలో కొన్ని మార్పులు చేర్పులు మరికొంతమందిని సభ్యుల ఏర్పాటుకు పూర్తిస్థాయిలో గోళ్ళ రాజేష్ కమిటీ సంక్షిప్తం చేయనుందని తెలియజేసుకుంటున్నాం..

# స్వర్ణభారత్--సేవా హారతి' రజతోత్సవాలు..

నెల్లూరు జిల్లా (వెంకటాచలం): గ్రామీణ ప్రాంతాల సమగ్ర వికాసం, నిస్వార్థ ప్రజాసేవలో గత 25 సంవత్సరాలుగా స్వర్ణభారత్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రశంసించారు. వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్ ప్రాంగణం ప్రజామందిరంలో సోమవారం నిర్వహించిన "స్వర్ణభారత్--సేవా హారతి" 25 వసంతాల సేవోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భారతదేశ గౌరవ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు, రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ, వై. సత్యకుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, స్వర్ణభారత్ ట్రస్ట్ చైర్మన్ కామినేని శ్రీనివాస్, మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్, ముప్పవరపు ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ముప్పవరపు హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా అక్షర విద్యాలయ ప్రాంగణాన్ని, సోమా స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాన్ని సందర్శించిన సీఎం యోగి ఆదిత్యనాథ్, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్, స్వామి వివేకానంద విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు, ట్రస్ట్ శిక్షణార్థులతో ముచ్చటించారు. అనంతరం స్వర్ణభారత్ ట్రస్ట్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి యోగి మాట్లాడుతూ స్వర్ణభారత్ ట్రస్ట్ ఏర్పాటుకు స్ఫూర్తిగా నిలిచిన భారతదేశ గౌరవ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు బహుముఖ ప్రజ్ఞాశాలి అని యోగి ఆదిత్యనాథ్ అన్నారు. సరళత, సహజత్వం, నిరాడంబరమైన వ్యక్తిత్వంతో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. భావజాలాలకు అతీతంగా అందరినీ కలుపుకొని వెళ్లే వ్యక్తిత్వం వెంకయ్యనాయుడిదని, రాజ్యసభ చైర్మన్‌గా ఉన్న సమయంలో అన్ని పార్టీలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ఆ పదవికి, బాధ్యతలకు అద్భుతంగా న్యాయం చేశారని ప్రశంసించారు. ఉత్తర, దక్షిణ భారతదేశాల మధ్య వెంకయ్యనాయుడు సాంస్కృతిక వారధిగా పనిచేశారని, తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, వేషభాషలు, వంటకాలను దేశంలోని ఇతర ప్రాంతాలకు పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు.

వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యం

2001లో స్వర్ణభారత్ ట్రస్ట్ సేవా ప్రయాణం ప్రారంభమైందని యోగి ఆదిత్యనాథ్ అన్నారు. అదే సమయంలో దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే మరో మహత్తర ప్రయాణం కూడా ప్రారంభమైందని, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్ల ప్రస్థానం, స్వర్ణభారత్ ట్రస్ట్ 25 ఏళ్ల సేవా ప్రస్థానం ఒకేసారి పూర్తికావడం ఆనందదాయకమన్నారు.

రెండు ప్రస్థానాల ఆశయం "వికసిత్ భారత్" నిర్మాణమే అని పేర్కొన్నారు.

ప్రభుత్వం, సమాజం కలిసి పనిచేసినప్పుడే సానుకూలమైన, శాశ్వతమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు.

గ్రామాలే భారతదేశానికి బలమైన పునాదులు

భారతదేశంలో గ్రామాలు ఒకప్పుడు జ్ఞానం, సంస్కృతి, సంప్రదాయాలు, జల సంరక్షణ, ఆర్థిక వ్యవస్థకు కేంద్రాలుగా ఉండేవని యోగి తెలిపారు. పశు పోషణ, గ్రామీణ చేతివృత్తులు, ఉత్పత్తి, వినియోగం వంటి అన్ని అంశాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానమై ఉండేవని వివరించారు. మహాత్మా గాంధీ కలలుగన్న "గ్రామ స్వరాజ్యం", నానాజీ దేశ్‌ముఖ్ రూపొందించిన చిత్రకూట్ గ్రామీణాభివృద్ధి నమూనా స్ఫూర్తితో స్వర్ణభారత్ ట్రస్ట్ గ్రామీణ సాధికారతకు కృషి చేస్తోందని ప్రశంసించారు.

గ్రామీణాభివృద్ధికి స్వర్ణభారత్ ట్రస్ట్ కృషి

2001లో ముప్పవరపు వెంకయ్యనాయుడు స్వర్ణభారత్ ట్రస్ట్ స్థాపనకు శ్రీకారం చుట్టారని యోగి తెలిపారు. గత 25 సంవత్సరాలుగా గ్రామీణాభివృద్ధి, గ్రామీణ సాధికారత, స్వయం సమృద్ధి కోసం ట్రస్ట్ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. మానవులకు వైద్య సేవలతో పాటు పశువులకు వైద్యం, మహిళా సాధికారత, విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి అనేక రంగాల్లో ట్రస్ట్ సేవలు అందిస్తోందని తెలిపారు. చదువుకు దూరమైన పిల్లలకు అండగా.. చదువుకు దూరమైన పిల్లలను చేరదీసి వారికి ఉచిత విద్య, వసతి కల్పిస్తున్న బ్రిడ్జ్ స్కూల్ సేవలు అభినందనీయమని యోగి ఆదిత్యనాథ్ అన్నారు. అక్షర విద్యాలయం, స్వర్ణభారత్ విద్యామందిరం ద్వారా పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తెలిపారు. చదువుకు దూరమైన పిల్లలను విద్యకు దగ్గర చేయడం, వారిని భవిష్యత్ భారత పౌరులుగా తీర్చిదిద్దడం జాతి నిర్మాణంలో భాగస్వామ్యం కావడమేనని అన్నారు.

అటల్ ఆవాసీయ పాఠశాలల ద్వారా ఉచిత విద్య

ఉత్తరప్రదేశ్‌లో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల పిల్లల కోసం అటల్ ఆవాసీయ పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు యోగి తెలిపారు. కోవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను కూడా ఈ పాఠశాలల్లో చేర్చి ఉచిత విద్య అందిస్తున్నామని చెప్పారు. సాంకేతికతను అనుసంధానం చేస్తూ అధునాతన విద్యను అందిస్తున్నామని, ఈ పాఠశాలల్లో 50 శాతం సీట్లను బాలికలకు కేటాయించినట్లు వివరించారు. నెల్లూరులోని బ్రిడ్జ్ స్కూల్, ఉత్తరప్రదేశ్‌లోని అటల్ ఆవాసీయ పాఠశాలలు వేర్వేరు రాష్ట్రాల్లో, వేర్వేరు భాషల్లో ఉన్నప్పటికీ వాటి లక్ష్యం ఒక్కటేనని---చదువుకు దూరమైన పిల్లలను విద్యకు దగ్గర చేయడమేనని పేర్కొన్నారు.

యువత, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు

నేటి యువత దేశ, విదేశాల్లో అనేక అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారని, అయితే వారు ఎక్కడికి వెళ్లినా వారి హృదయాల్లో భారత్ నిలిచి ఉండాలని యోగి ఆకాంక్షించారు. భారతీయ సంస్కృతి పట్ల గౌరవం, సమాజం పట్ల సంవేదనశీలతతో పాటు "నేషన్ ఫస్ట్--దేశమే ప్రథమం" అనే భావన యువతలో ఉండాలని అన్నారు. నైపుణ్య శిక్షణ, కంప్యూటర్ శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా యువతకు ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు. మహిళా సాధికారతకు కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లో ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేక ఉత్పత్తి, ప్రత్యేక చేతివృత్తి ఉందని యోగి తెలిపారు. వారణాసి సిల్క్ చీరలు, మొరాదాబాద్ ఉత్పత్తులు, భదోహీ కార్పెట్లకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. ఆధునిక సాంకేతికత, కొత్త డిజైన్లు, ఆర్థిక సహాయం, మార్కెటింగ్ అవకాశాలతో స్థానిక కళాకారులు, చేతివృత్తుల వారిని అనుసంధానం చేస్తున్నామని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడం ద్వారా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ప్రజలకు నేరుగా అందించగలుగుతున్నామని యోగి అన్నారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేస్తున్నామని తెలిపారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, ఆయుష్మాన్ భారత్, పక్కా ఇళ్లు, ఉజ్వల వంటి పథకాల ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అనేక ప్రయోజనాలు అందుతున్నాయని పేర్కొన్నారు. స్వర్ణభారత్ ట్రస్ట్ కూడా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఆటోక్యాడ్, జీఐఎస్, డ్రోన్ టెక్నాలజీ వంటి రంగాల్లో శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. గత 25 సంవత్సరాలుగా ట్రస్ట్ చేస్తున్న సేవలు కేవలం సేవా కార్యక్రమాలు మాత్రమే కాదని, గ్రామీణాభివృద్ధి, సామాజిక సాధికారత, యువత మహిళల అభ్యున్నతి, జాతి నిర్మాణానికి చేస్తున్న మహత్తర కృషి అని కొనియాడారు. స్వర్ణభారత్ ట్రస్ట్ సేవా ప్రయాణం భవిష్యత్తులో మరింత విస్తరించి, వికసిత్ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.






గ్రామీణ భారత ప్రగతే స్వర్ణభారత్ ట్రస్ట్ లక్ష్యం: వెంకయ్యనాయుడు

ఈ సందర్భంగా భారతదేశ గౌరవ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, గ్రామీణ భారతదేశం పురోగమించినప్పుడే సమగ్ర దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్న లక్ష్యంతోనే స్వర్ణభారత్ ట్రస్ట్‌ను నెలకొల్పినట్లు తెలిపారు. విద్య, వైద్యం, నైపుణ్యాభివృద్ధి ద్వారా సామాజిక అంతరాలను తగ్గించడమే తమ ప్రధాన ఉద్దేశమన్నారు. పేదరిక నిర్మూలనకు కేవలం సహాయం అందించడం కాకుండా యువత తమ కాళ్లపై తాము నిలబడేలా చేయడమే నిజమైన సాధికారత అని ఉద్ఘాటించారు. తమ పిల్లలను రాజకీయాల వైపు ప్రోత్సహించలేదని పేర్కొన్న వెంకయ్యనాయుడు, తన మానసపుత్రిక అయిన స్వర్ణభారత్ ట్రస్ట్ బాధ్యతలను కుమార్తె శ్రీమతి దీపా వెంకట్‌కు అందించానని, తన కుమారుడు ముప్పవరపు ఫౌండేషన్ ద్వారా సేవలు అందిస్తున్నారని తెలిపారు. వారి రాజకీయ భవిష్యత్తు గురించి తాను ప్రస్తావించనని, ప్రోత్సహించనని, అయితే వారి సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కోరారు.

పాతికేళ్ల నిరంతర సేవ అభినందనీయం: పొంగూరు నారాయణ

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ, భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు మానసపుత్రికగా స్వర్ణభారత్ ట్రస్ట్ 2001లో ప్రారంభమైందన్నారు. సమాజానికి, తాను జన్మించిన ఊరికి ఏదైనా చేయాలనే సంకల్పంతో వెంకయ్యనాయుడు ఈ ట్రస్ట్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. గత 25 ఏళ్లుగా స్వర్ణభారత్ ట్రస్ట్ లక్షలాది మంది పేదలు, మహిళలు, రైతులు, గ్రామీణ యువత జీవితాల్లో వెలుగులు నింపుతోందని మంత్రి నారాయణ అన్నారు. నెల్లూరులోనే కాకుండా విజయవాడ, హైదరాబాద్‌లలో కూడా సేవా కార్యక్రమాలను విస్తరించి ఎంతోమంది జీవితాల్లో మార్పు తీసుకొస్తోందన్నారు.వెంకయ్యనాయుడు స్నేహితుడు కామినేని వెంకటేశ్వర్లు చైర్మన్‌గా, కుమార్తె దీపా వెంకట్ మేనేజింగ్ ట్రస్టీగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదనే లక్ష్యంతో, గ్రామీణ నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న స్వర్ణభారత్ ట్రస్ట్ కృషి అభినందనీయమన్నారు. గ్రామీణ యువత నైపుణ్యాలను అభివృద్ధి చేసి ఉపాధి అవకాశాలు కల్పించడం, అన్నదాతలు వినూత్న వ్యవసాయ విధానాలను అవలంబించి ఆర్థికంగా బలపడేలా చేయడం, పేదలకు మెరుగైన వైద్యం అందించడం, మహిళలు సాధికారత సాధించి ఆర్థికంగా బలపడేలా చేయడం వంటి లక్ష్యాలతో ట్రస్ట్ ముందుకు సాగుతోందని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం పొందకుండా, విదేశాల నుంచి ఎటువంటి నిధులు తీసుకోకుండా 25 సంవత్సరాలుగా ట్రస్ట్ సేవలు అందించడం గొప్ప విషయమన్నారు. ఒక సేవా సంస్థను ప్రారంభించడం సులువే అయినప్పటికీ, పాతికేళ్ల పాటు అదే నిబద్ధతతో, విస్తృత స్థాయిలో నిరంతరాయంగా నిర్వహించడం ట్రస్ట్ నిర్వాహకుల అంకితభావానికి నిదర్శనమన్నారు. అక్షర విద్యాలయం ద్వారా గ్రామీణ నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన, సంస్కారవంతమైన విద్యను అందిస్తున్న తీరును అభినందించారు. స్వచ్ఛంద సంస్థలు సమాజ నిర్మాణంలో ప్రభుత్వాలతో సమానంగా కీలక పాత్ర పోషించగలవని, నెల్లూరు జిల్లాలో స్వర్ణభారత్ ట్రస్ట్ సాధించిన ఫలితాలు ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. "వెంకయ్యనాయుడు కేవలం ఒక వ్యక్తి కాదు.. ఆయన ఒక వ్యవస్థ" అని మంత్రి నారాయణ పేర్కొన్నారు. తెలుగుజాతి గర్వించదగ్గ జాతీయ నాయకుడిగా, విలువలకు నిలువెత్తు నిదర్శనంగా వెంకయ్యనాయుడు నిలిచారని కొనియాడారు. రాజకీయాల్లో ఎటువంటి వారసత్వపు అండదండలు లేకుండా సాధారణ కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించి, దేశంలోనే రెండో అత్యున్నత రాజ్యాంగబద్ధ పదవైన భారత ఉపరాష్ట్రపతి స్థాయికి ఎదిగిన వెంకయ్యనాయుడు ప్రయాణం స్ఫూర్తిదాయకమన్నారు. 25 ఏళ్లుగా నిరంతరం సేవలు అందిస్తున్న స్వర్ణభారత్ ట్రస్ట్ నిర్వాహకులు, సిబ్బంది, వాలంటీర్లు, భాగస్వామ్య సంస్థలకు మంత్రి నారాయణ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

స్వర్ణభారత్ ట్రస్ట్ సేవలు మార్గదర్శకం: వై. సత్యకుమార్ యాదవ్

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, రాజకీయాల్లో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పటికీ తన సొంత ప్రాంత గ్రామీణ ప్రజలకు శాశ్వత ప్రయోజనం చేకూర్చాలన్న వెంకయ్యనాయుడు తపనకు స్వర్ణభారత్ ట్రస్ట్ నిదర్శనమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఆధునిక వైద్య సదుపాయాలను చేరువ చేయడంలో ట్రస్ట్ చేస్తున్న కృషి అమోఘమని పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరాలు, నేత్ర చికిత్సలు, మందుల పంపిణీ ద్వారా ఎందరో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని తెలిపారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలు నేర్పించి వేలాది మంది యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడం ఆదర్శనీయమన్నారు. స్వర్ణభారత్ ట్రస్ట్ 25 ఏళ్ల సేవా ప్రస్థానం సమాజానికి ఒక ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. విద్య, వైద్యం, నైపుణ్యాభివృద్ధి, మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి రంగాల్లో ట్రస్ట్ కొనసాగిస్తున్న సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

### సర్వేపల్లి గడ్డపై సీఎం యోగి అడుగుపెట్టడం అదృష్టం : సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

స్వర్ణ భారత్ ట్రస్ట్ 25 ఏళ్లుగా గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, నైపుణ్యాభివృద్ధి, మహిళా సాధికారత రంగాల్లో అందిస్తున్న సేవలు అభినందనీయమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి అన్నారు. స్వర్ణ భారత్ ట్రస్ట్ ద్వారా వేలాది మంది యువత, కుటుంబాలకు స్వావలంబన కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని పేర్కొన్నారు. అక్షర విద్యాలయం విద్యతో పాటు భారతీయ సంస్కృతి, మానవీయ విలువలు, క్రమశిక్షణ, దేశభక్తిని విద్యార్థుల్లో పెంపొందిస్తోందని తెలిపారు. మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు సేవా దృక్పథం, ఆలోచన, దూరదృష్టి ట్రస్ట్ సేవా ప్రస్థానానికి స్ఫూర్తిగా నిలిచాయని అన్నారు. యోగి ఆదిత్యనాథ్ కర్మతత, క్రమశిక్షణ, దూరదృష్టితో కూడిన నాయకత్వం స్ఫూర్తిదాయకమని, ఆయనను సర్వేపల్లి గడ్డపై స్వాగతించడం గర్వకారణమని సోమిరెడ్డి పేర్కొన్నారు. ట్రస్ట్ సేవలు భవిష్యత్తులో మరింత విస్తరించి, మరింత మంది యువత, మహిళలు, పేదలకు ప్రయోజనం చేకూర్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, ట్రస్ట్ సభ్యులు, విద్యార్థులు, శిక్షణార్థులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోజురోజుకు పెరిగిపోతున్న నిత్యవసర ధరలను అరికట్టాలని ఆర్డిఓకు పట్టణ ఆదర్శ వేదిక ప్రతినిధులు వినతి



రేపల్లె సెప్టెంబర్ 7 : గత మూడు నెలలుగా నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నిత్యవసర ధరలను నియంత్రించాలని కోరుతూ రేపల్లె పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో పీజీ ఆర్ఎస్ నందు ఆర్డిఓ బి శ్రీదేవికి వినతి పత్రం అందజేశారు సామాన్య మధ్యతరగతి ప్రజలు రోజువారి వాడుకునే నిత్యవసర సరుకులు పంచదార ఉల్లిపాయలు చింతపండు బియ్యం కందిపప్పు తదితర వస్తువులు ధరలు రోజురోజుకు విపరీతంగా పెరిగిపోయి కూలీలు చేతివృత్తుల వారు చిరు వ్యాపారులు తోపాటు సామాన్య మధ్య తరగతి ప్రజలు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆదర్శ వేదిక కన్వీనర్ వై కిషోర్ బాబు పేర్కొన్నారు ఈ సందర్భంగా అధికారులు ప్రజాప్రతినిధులు నిత్యవసర ధరలు నియంత్రించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఆదర్శ వేదిక ప్రతినిధులు బివి మోహన్ రావు జి సాంబశివరావు ఆర్. దుర్గాప్రసాద్ జే కళ్యాణి కొడాలి ఆనంద్ ఆర్డిఓకు వినతి పత్రం అందజేసిన వారిలో ఉన్నారు

## 75 వేల 762 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు లబ్ధిదారునికి అందజేత



రేపల్లె టౌన్ సెప్టెంబర్ 07 ..బాపట్ల జిల్లా: రేపల్లి పట్టణంలోని గాలి వారి వీధికి చెందిన కాకుమాను భవానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 75 వేల 762 రూపాయలు చెక్కును మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ అందజేశారు మంత్రి సత్య ప్రసాద్ చొరవతో సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం మంజూరైనట్లు తెలిపారు ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని శివప్రసాద్ పేర్కొన్నారు ఆర్థిక ఇబ్బందులతో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి భరోసా నిలుస్తుందని శివప్రసాద్ అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు

## ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్లో పాల్గొన్న రేపల్లె మదర్ థెరీసా మహిళా యునెస్కో క్లబ్ కన్వీనర్ దాసరి ఝాన్సీ లక్ష్మి




రేపల్లె సెప్టెంబర్ 07.., బాపట్ల జిల్లా: ఈనెల 2 మూడో తేదీలలో ఢిల్లీలో మోబిఎస్ ఫౌండేషన్ యునెస్కో క్లబ్స్ ఇతర స్వచ్ఛంద సంస్థల తో జరిగిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్లో రేపల్లె మదర్ థెరీసా మహిళ యునెస్కో క్లబ్ డైరెక్టర్ దాసరి ఝాన్సీ లక్ష్మి పాల్గొన్నారు . సుస్థిర విద్య అనే అంశంపై ప్రధానంగా ఈ కాన్ఫరెన్స్లో చర్చించడం జరిగిందని ఆమె తెలిపారు విద్యుత్ ద్వారా సమాజంలో మార్పులు తీసుకుని రాగలమని పర్యావరణ పరిరక్షణ మడ అడవుల రక్షణ మహిళా సాధికారిక. బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనేది తమ అభిప్రాయమని సదస్సులో వివరించారు ఆంధ్రప్రదేశ్ నుండి దాసరి ఝాన్సీ లక్ష్మీ రేపల్లె.. తోపాటు మహారాష్ట్ర కర్ణాటక.. పంజాబ్ రాజస్థాన్ తెలంగాణ . ప్రయాగ్ రాజ్ తదితర రాష్ట్రాల నుండి కోఆర్డినేషన్ కమిటీగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఆమె తెలిపారు

## వినాయక మండపాలు, విగ్రహాల ఏర్పాటుకు ముందస్తు అనుమతి తప్పనిసరి...

సింగిల్ విండో విధానంలో అనుమతుల ప్రక్రియ మరింత సులభతరం..

ఆన్‌లైన్ దరఖాస్తుల కోసం ప్రత్యేక పోర్టల్ ప్రారంభం..

జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్.




బాపట్ల జిల్లా ఇన్చార్జి బాపట్ల సెప్టెంబర్ 07.. : బాపట్ల జిల్లాలో వినాయక మండపాలు, విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా ముందస్తు అనుమతి పొందాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ స్పష్టం చేశారు. అనుమతుల ప్రక్రియను వేగవంతం, సరళతరం చేస్తూ ఆన్‌లైన్ 'సింగిల్ విండో' విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఈ విధానం ద్వారా పోలీస్, ఫైర్, మున్సిపల్,పంచాయతీ, విద్యుత్, రెవెన్యూ శాఖలకు సంబంధించిన అనుమతులను ఒకే చోట, పూర్తిగా ఉచితంగా పొందవచ్చని పేర్కొన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు విధానం.. నిర్వాహకులు https://ganeshutsav.net/ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

## బాపట్ల జిల్లాలో తూతూ మంత్రంగా తెలుగుదేశం పార్టీ ఇంటింటికి ప్రచారం

కొన్నిచోట్ల మొక్కుబడిగా ఇళ్ల సందర్శన

క్షేత్రస్థాయిలో కనిపించని టిడిపి నాయకుల చిత్తశుద్ధి



బాపట్ల జిల్లా ఇన్చార్జి సెప్టెంబర్ 07.. : ఇంటింటికి తెలుగుదేశం రెండేళ్ల కూటమి పాలనను ప్రజలకు వివరించే ఒక బృహత్తర కార్యక్రమం ప్రతి ఇంటికి వెళ్లి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికలు ఆర్థిక ఇబ్బందులు ఉన్న హామీల అమలుకు ప్రభుత్వం ఎలా పాటుపడుతుందో వివరించి పార్టీపై మరింత సానుకూలత పెంచడానికి ప్రజాప్రతినిధులు నేతలకు దొరికిన ఒక చక్కని సదా అవకాశం పార్టీకి పెట్టని కోటలా ఉన్న సాంప్రదాయ ఓటు బ్యాంకు లో పలు కారణాలతో టిడిపి దూరంగా ఉంటున్న వర్గాలను అక్కున చేర్చుకుని మన్ననలు పొందడమే ఇంటింటికి టిడిపి అంతిమ లక్ష్యం ఇది మొదలుపెట్టి ఇప్పటికి దాదాపు 40 రోజులవుతుంది మరో నాలుగు ఐదు రోజుల్లో దీనికి ముగింపు పడనున్నది కానీ క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమం తీరు అధిష్టానం లక్ష్యాలకు భిన్నంగా ఉంది కొన్ని చోట్ల అంతా సజావుగా సాగుతున్న అగ్రనాయకత్వం ఒత్తిడి కారణంగా సదరు రాసుకును మామ అనిపించే విధంగా కొన్ని నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమం జరుగుతూ ఉంది బాపట్ల జిల్లాలో నియోజకవర్గాల వారీగా చూస్తే బాపట్లలో 69 చీరాల 64 పరుచూరు 69 రేపల్లె 73 సంతనూతలపాడు 89 వేమూరు 89 అద్దంకి 66 చేతలలో ఇంటింటికి టిడిపి ఇప్పటివరకు పూర్తయినట్లు బాపట్ల పార్లమెంటు పరిధిలో అందిన రిపోర్టు ప్రకారం 74% ఎల్ల సందర్శన పూర్తయినట్లు పార్టీ వర్గాలు అధికారికంగా తెలిపారు కానీ దాదాపు 50% వ్యవహారం ఫోటో తీసి అప్లోడ్ చేయడానికి కరపత్రం ఇవ్వడానికే పరిమితం తప్ప కనీసం ప్రోగ్రాం పేరు కూడా కొన్నిచోట్ల ప్రజలకు చెప్పే ప్రయత్నం చేయకపోవడం గమనార్హం

## ఆపరేషన్ వజ్రప్రహార్'లో భాగంగా రేపల్లెలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

రేపల్లె డీఎస్పీ ఆధ్వర్యంలో 83 మంది పోలీసులతో కార్డన్ అండ్ సెర్చ్

సరైన పత్రాలు లేని 70 వాహనాలు సీజ్

నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం

రేపల్లె డీఎస్పీ షేక్.అబ్దుల్ అజీజ్

బాపట్ల జిల్లా రేపల్లె సెప్టెంబర్ 07:



జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు నేరాల నియంత్రణ మాదకద్రవ్యాల నిర్మూలనే ప్రధాన లక్ష్యంతో రేపల్లె పట్టణంలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగిందని రేపల్లె డీఎస్పీ షేక్.అబ్దుల్ అజీజ్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రేపల్లె డీఎస్పీ గారి ఆధ్వర్యంలో రేపల్లె పట్టణ, రూరల్, వేమూరు, చుండూరు సీఐ లు అశోక్ బాబు, సురేష్ బాబు, నఫీజ్ భాష, ఆనంద్ రేపల్లె సబ్ డివిజన్ పరిధిలోని ఎస్.ఐ లు, 83 మంది పోలీస్ సిబ్బందితో రేపల్లె పట్టణంలోని రెండవ వార్డులో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా అనుమానాస్పద వ్యక్తులు, పాత నేరస్తులు, ఇళ్లు, దుకాణాలు పరిసర ప్రాంతాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల నిల్వ, విక్రయాలు మరియు వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అలాగే వాహనాల పత్రాలు పరిశీలిస్తూ సరైన పత్రాలు లేని 70 అనుమానిత వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం స్థానిక ప్రజలకు గంజాయి వంటి మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించి, వాటికి దూరంగా ఉంటావని వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా రేపల్లె డిఎస్పి అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రెండవ వార్డులో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఆపరేషన్ లో సబ్ డివిజన్ పరిధిలోని మొత్తం 83 మంది పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, పాత నేరస్తులు, ఇళ్లు, దుకాణాలు పరిసర ప్రాంతాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 70 అనుమానిత వాహనాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత, కుటుంబ, సామాజిక జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా గంజాయి వంతు మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్-112 కు కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## పి జి ఆర్ ఎస్ నందు వచ్చిన అర్జీలను అధికారులు సత్వరం పరిష్కరించాలి

రేపల్లె ఆర్డిఓ బి శ్రీదేవి



రేపల్లె సెప్టెంబర్ 07 : రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం, రేపల్లె నందు రెవెన్యూ డివిజనల్ అధికారి వారి అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించుట జరిగినది సదర కార్యక్రమమునకు వచ్చిన ఫిర్యాదు వివరములు వేమూరు మండలం చావలి గ్రామం విష్ణు మొలకల లక్ష్మీ నాంచారమ్మ అనువారు వారి ఇంటి....ని వేసిన స్థల సమస్యను పరిష్కరించవలసినదిగా కోరుతూ రేపల్లె మండలం బేతపూడి గ్రామ నివాసి అయిన ఎనుముల నెహ్రూ అనువారు వారి ఇంటిని అద్దెకు ఇవ్వటం జరిగినదని, అద్దె తీసుకున్న వ్యక్తి ఖాళీ చేయడం లేదని అతని మీద తగు చర్య తీసుకొన వలసినదిగారేపల్లె మండలం బేతపూడి గ్రామ నివాసి అయిన గుత్తికొండ జయంతి బాబు అనువారు బేతపూడి రీ సర్వే నందు తన భూమి తగ్గినదని మరొకసారి సర్వే చేయవలసినదిగా కోరుతూ రేపల్లె మండలం ఇసుకపల్లి గ్రామ నివాసి అయిన ఎలవర్తి శివపార్వతి అనువారు వారికి ఓల్డ్ ఏజ్ పెన్షన్ మంజూరు చేయవలసిందిగా కోరుతూ రేపల్లె మండలం పేటేరు గ్రామ నివాసి అయిన షేక్ నాగూర్ షఫీ అనువారు సిసి రోడ్డు నిర్మాణం నందు మధ్యలో వదిలేసిన సిమెంటు రోడ్డు ఖాళీ భాగమును పూర్తి చేయవలసిందిగా కోరుతూ . రేపల్లె మున్సిపాలిటీ నుండి షేక్ కుదిస్య అనువారు వారి తలాక్నామా నందు తారీకు తప్పుగా నమోదు కాబడినదని దానిని సరి చేయవలసిందిగా కోరుతూ . నిజాంపట్నం మండలం , హరిస్ పేట గ్రామ నివాసి అయిన చిప్పల వెంకటేశ్వరరావు అనువారు వారి మాగాణి మరియు చుట్టూ ప్రక్కల భూమికి నీటి సరఫరా చేయవలసిందిగా కోరుతూ మొత్తం ఏడు అర్జీలు . వచ్చినట్లు ఆర్డీవో బి శ్రీదేవి తెలిపారు ప్రతి సోమవారం రేపల్లె ఆర్డీవో కార్యాలయంలో జరిగే పి జి ఆర్ ఎస్ ను రేపల్లె వేమూరు నియోజవర్గ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డిఓ కోరారు అర్జీలను సత్వరం పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు

## ఓటర్ల మ్యాపింగ్ ఓటర్ల ప్రత్యేక జాబితా పారదర్శకంగా పగడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



బాపట్ల జిల్లా అమర్తలూరు వేమూరు సెప్టెంబర్ 7 : బాపట్ల జిల్లా అమృతలూరులో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ: ఓటర్ల సవరణ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని ఆదేశం! పెదపూడి గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి బిఎల్ఓ, ఏఈఆర్ఓ లాగిన్‌లలో పెండింగ్ వివరాలపై సమీక్ష ఓటర్ల మ్యాపింగ్, ఫోటోల నమోదు ప్రక్రియలో తలెత్తిన సమస్యలపై అధికారులతో ప్రత్యేకంగా చర్చించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పాఠశాల సమీపంలో వృద్ధ మహిళను స్వయంగా పలకరించి, ఆమె సమస్యను తెలుసుకుని పిన్షన్ మంజూరుకు అధికారులకు ఆదేశాలు ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టీకరణ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఈఆర్ఓ, సూపర్‌వైజర్లు, బిఎల్ఓలు విఆర్ఓలు తదితర జిల్లా అధికారులు

## డీఎస్సీ లో జరిగిన అక్రమాలు పుట్టగొడుగుల్లా బయటికి వస్తున్న పట్టించుకోని సీఎం చంద్రబాబు నాయుడు

పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీ దేవమ్మ....



పత్తికొండ సెప్టెంబర్..7:డీఎస్సీలో జరిగిన అక్రమాలు పుట్టగొడుగుల బయటికి వస్తున్నప్పటికీ అవేమీ పట్టనట్టుగా సీఎం చంద్రబాబు ప్రవర్తించడం తగదని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గారు విమర్శించారు. డీఎస్సీలో జరిగిన అక్రమాలకు బాధ్యత వహించి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కౌతాళం మండలం వల్లూరు పాఠశాలలో పని చేస్తున్న ఈడిగా ప్రభాకర్ కనీసం టెట్ పాస్ కాకుండా స్పోర్ట్స్ కోటా లో ఉద్యోగం ఇచ్చారనీ ఆరోపణలు వస్తున్నాయి కావున వీటిని విచారించాలని తెలియజేశారు. అర్హులైన నిరుద్యోగ యువతకు మోసం చేసేలా వ్యవహరించిన విధానాన్ని గుర్తించి అనుభవం గల నాయకుడు అని చెప్పుకునే చంద్రబాబు ఇప్పటికైనా తన కుమారుడు చేత రాజీనామా చేయించాలని సూచించారు. డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలను, కులాలను మార్చి అనేక విధాలుగా అక్రమాలు జరిగాయని చెప్పడానికి తమ వద్ద రుజువులు ఉన్నాయని చూపించారు. పత్తికొండలో వైసీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గారు మాట్లాడారు. కర్నూలు జిల్లాలో జరిగిన కొన్ని అక్రమాలను విలేకరులకు వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే అర్హులైన నిరుద్యోగ అభ్యర్థుల పక్షాన వైఎస్ఆర్సిపి పోరాటం చేస్తుందని హెచ్చరించారు. తామేదో అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నామని కొండారెడ్డి బురుజు వద్దకు పిలిపించి ధర్నా చేయించడం సిగ్గుచేటని ఇప్పటికైనా తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు. నిజంగా ప్రతిభతో ఉద్యోగం సాధించిన వారికి తాము వ్యతిరేకం కాదని ఆమె చెప్పారు.యువగలం పాదయాత్ర లో పాల్గొన్న యువకులకు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ నాయకులు,ఎంపీపీ,మండల కన్వీనర్,నా సెల్ జిల్లా అధ్యక్షులు, మైనారిటీ నాయకులు,జిల్లా కమిటి నాయకులు,మండల కమిటీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో మొబైల్ ఫోన్లు రికవరీ

బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్



బాపట్ల జిల్లా ఇన్చార్జి బాపట్ల సెప్టెంబర్ 7: సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రజలు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగిస్తున్నట్లు బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ తెలిపారు జిల్లా పోలీస్ కార్యాలయంలో సుమారు 50.20 251 యొక్క ఫోన్లను నేరుగా బాధితులకు ఆయన అందజేశారు ఇప్పటివరకు జిల్లాలో 1572 మొబైల్ ఫోన్స్ రికవరీ చేసినట్లు ఆయన పేర్కొంటూ ప్రజలు తమ విలువైన వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

## బాపట్ల జిల్లా టిడిపి స్థానిక సంస్థల ఇన్చార్జిగా మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి



రేపల్లె సెప్టెంబర్ 7 : బాపట్ల జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జిగా గురజాల కు చెందిన మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిని నియమిస్తూ టిడిపి కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది త్వరలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరగనున్న తరుణంలో పార్టీ ఈ కీలక బాధ్యతలను ఆయనకు అప్పగించింది బాపట్ల జిల్లా రాజకీయాలలో ఒక్కసారిగా ఎన్నికల వేడి నెలకొంది

## ఆరోగ్య కేంద్ర ప్రయోగశాల పరిశీలన...

తెనాలి సంగం జాగర్లమూడి



సెప్టెంబర్ 7 . : రూరల్ మండలం సంగం జాగర్లమూడి ఆరోగ్య కేంద్రం ప్రయోగశాలను సోమవారం జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ తమ సిబ్బందితో కలిసి పరిశీలించారు. వైద్యశాల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. ప్రతిరోజు ఎంత మంది రోగులు వైద్యశాలకు వచ్చి వైద్య సేవలు పొందుతున్నది సిబ్బందిని అది తెలుసుకున్నారు.

జ్వరముల తీవ్రత

రక్తపూతల నమూనాల సేకరణ, ప్రయోగశాల పనితీరు క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సలహాలు సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్ర సేవలను గ్రామస్తులు సద్విని చేసుకోవాలని, జ్వరము వచ్చిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్యునిసలహా మేరకు చికిత్స పొందవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ షేక్ హనీఫ్, తెనాలి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ అందె బాలచంద్రమౌళి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆళ్లగడ్డ వెంకటేశ్వరరావు, ల్యాబ్ టెక్నీషియన్ చెరుకూరి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు దరఖాస్తు!



భట్టిప్రోలు, బాపట్ల జిల్లా : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు సెప్టెంబర్ 7వ తేదీ నుండి 16వ తే ఆదీ వరకు వివిధ రకాల పెన్షన్లకు అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకునే భట్టిప్రోలు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిని ఎస్ వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని గ్రామ,స్వర్ణ గ్రామ కార్యాలయాలలో పెన్షన్ దరఖాస్తు చేసుకునవచ్చునన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, చేనేత,కల్లుగీత, డప్పు,ఇతర వృత్తిదారులు పెన్షన్ నమోదుకు అర్హులని ఆమె తెలిపారు. దరఖాస్తు చేసుకో దలచిన వారు అన్ని సర్టిఫికెట్లతో జత చేసి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని వినియోగించుకునవ లెనని ఆమె తెలిపారు.

శ్రీ వార్త
జాతీయ తెలుగు దినపత్రిక
కొత్త ఆలోచన.. కొత్త వార్త
మంగళవారం - 08 - సెప్టెంబర్ - 2026

# స్టారా.. ఫ్రాడ్ స్టారా...

- సామాజిక మాధ్యమాల్లో లక్షలాది వీడియోల చక్కర్లు
- అత్యధికంగా షారుఖ్, అలియా భట్, మస్క్ వీడియోలు
- వాటితో ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లు



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రాకతో ప్రయోజనాలే కాదు.. అదే స్థాయిలో నష్టమూ జరుగుతోంది. ఏఐ సాంకేతికతతో రూపొందిన లక్షలాది డీప్‌ఫేక్ వీడియోలు సామాజిక మాధ్యమాల్లో ప్రపంచవ్యాప్తంగా చక్కర్లు కొడుతున్నాయి. వాటిలో పలు కంపెనీలను ప్రమోట్ చేస్తున్నట్లుగా సెలబ్రిటీల డీప్‌ఫేక్ వీడియోలు సైతం ఉన్నాయి. దీంతో ఏది నిజమైనదో, ఏది కాదో అంతుబట్టడంలేదు. నిజమైన వీడియోలను పోలిన ఈ మోసపూరిత కంటెంట్ ఆన్‌లైన్ స్కామ్‌గా మారడం ఆందోళన కలిగిస్తోంది.

## మోసగాళ్ల మాయ..

సామాజిక మాధ్యమాల్లో అనేక వైరల్ వీడియోలలో పలు బ్రాండ్స్‌ను ప్రమోట్ చేస్తూ సెలబ్రిటీలు కనిపిస్తున్నారు. ఈ వీడియోలు చూడడానికి నిజమైనవిగా కనిపిస్తున్నాయి. ఏఐ టెక్నాలజీని ఉపయోగించి ఇటువంటి డీప్‌ఫేక్ వీడియోలను మోసగాళ్లు రూపొందిస్తున్నారు. అంతర్జాతీయ సైబర్ సెక్యూరిటీ కంపెనీ మ్యాకఫీ 2025 సంవత్సరానికిగాను 'మోస్ట్ డేంజరస్ సెలబ్రిటీ: డీప్‌ఫేక్ డిసెప్షన్ లిస్ట్'విడుదల చేసింది. భారత్‌లో డీప్‌ఫేక్ సెలబ్రిటీ వీడియోల్లో అత్యధికంగా షారుఖ్ ఖాన్ దర్శనమిస్తున్నారు. ఆ తర్వాతి స్థానాల్లో సినీనటి అలియా భట్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ఉన్నారు. 2025 ఆగస్ట్‌లో ఆన్‌లైన్‌లో నిర్వహించిన మ్యాకఫీ సర్వేలో ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, జర్మనీ, భారత్, జపాన్, యూకే, యూఎస్‌కు చెందిన వేలాది మంది వినియోగదారులు పాలుపంచుకున్నారు.

## డీప్ లెర్నింగ్ టెక్నిక్స్‌తో..




ఏఐని ఉపయోగించి ప్రత్యేకంగా డీప్ లెర్నింగ్ టెక్నిక్స్‌తో సృష్టించిన వీడియో, ఇమేజ్, ఆడియోను డీప్‌ఫేక్ అంటారు. నిజమైన వ్యక్తి ఎప్పుడూ చేయని పనిని చేస్తున్నట్లు లేదా చెబుతున్నట్లు చూపించడానికి.. వాస్తవికత ఉట్టిపడేలా కంప్యూటర్ సాయంతో, ఇప్పటికే ఉన్న వీడియోలు, ఫొటోలు, ఆడియోలను అనుకూలంగా మార్చుకుని నకిలీ కంటెంట్ తయారు చేయడమే ఈ డీప్‌ఫేక్ ప్రత్యేకత. తప్పుడు సమాచారం వ్యాప్తి చేయడం, మోసం వంటి తప్పుడు ప్రయోజనాల కోసం డీప్‌ఫేక్‌లను ఉపయోగిస్తున్నారు. నకిలీ ఎండార్స్‌మెంట్స్, ఫాలోవర్లను పెంచుకోవడానికి బహుమతులను ఇవ్వడం వంటివి ప్రోత్సహించడానికి, ప్రజలను మోసపూరిత వెబ్‌సైట్స్, ఫిషింగ్ లింక్స్ లేదా హానికరమైన డౌన్‌లోడ్స్ వైపు మళ్లించడానికి డీప్‌ఫేక్‌లలో సెలబ్రిటీల పేర్లను సైబర్ నేరస్తులు ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.

## సగటున రూ. 34,500 నష్టం..

సైబర్ నేరస్తులు అంతర్జాతీయ ప్రముఖుల నుంచి భారత్‌కు చెందిన ప్రసిద్ధ వ్యక్తుల వరకు వారి అనుమతి లేకుండా, వారి వీడియోలు, పేర్లను ఉపయోగించి ప్రజలను మోసగిస్తున్నారని మ్యాకఫీ వివరించింది. సర్వేలో పాల్గొన్న వారిలో 90% మంది భారతీయులు సామాజిక మాధ్యమాల్లో నకిలీ లేదా ఏఐతో రూపొందిన సెలబ్రిటీ ప్రకటనల వీడియోలకు బలయ్యారని నివేదిక వెల్లడించింది. ఫలితంగా ఒక్కో బాధితుడికి సగటున రూ. 34,500 నష్టం వాటిల్లిందని తెలిపింది. ఇన్‌ఫ్లుయెన్సర్స్, ఆన్‌లైన్ ప్రముఖులున్న డీప్‌ఫేక్ కంటెంట్‌ను 60% మంది భారతీయులు వీక్షించారు. మోసపూరిత కంటెంట్ వేగంగా వ్యాప్తి చెందుతోందనడానికి ఈ గణాంకాలు నిదర్శనమని మ్యాకఫీ తెలిపింది.

## మూడు సెకన్ల ప్రసంగంతో..

సెలబ్రిటీల వీడియోలు, చిత్రాలు, స్వరాన్ని వారి అనుమతి లేకుండా ఉపయోగిస్తూ డీప్‌ఫేక్ వీడియోలతో సామాన్యులను మోసం చేస్తున్నారని నివేదిక పేర్కొంది. మూడు సెకన్ల ప్రసంగం ఉంటే చాలు.. స్కా మర్లు ఇప్పుడు నమ్మశక్యం కాని విధంగా డీప్‌ఫేక్‌లను రూపొందిస్తున్నారని మ్యాకఫీ వెల్లడించింది. ఇటువంటి డీప్‌ఫేక్ కంటెంట్‌లో చర్మ సంరక్షణ వస్తువులకు సంబంధించిన వీడియోలు 42% ఉన్నాయి. బహుమతులు 41%, క్రిప్టోకరెన్సీ లేదా ట్రేడింగ్ స్కీమ్స్ వీడియోలు 40% ఉన్నాయి.

## వేగంగా వ్యాప్తి..

'డీప్‌ఫేక్‌లు సైబర్ నేరస్తుల మోసపూరిత విధానాలను మా ర్చాయి. ఒకప్పుడు డిజిటల్ ఉపకరణం, కంప్యూటర్, నెట్‌వర్క్‌లోకి మోసపూరితంగా సైబర్ నేరగాళ్లు చొరబడి (హ్యా క్) ఆధీనంలోకి తీసుకునేవాళ్లు. ఇప్పుడు మానవ నమ్మకా న్ని హ్యాక్ చేస్తున్నారు. టెక్నాలజీ ఇప్పుడు మనం ఆరాధించే వ్యక్తుల స్వరాలు, ముఖాలు, ప్రవర్తనలను సులభంగా అ నుకరించగలదు. సెలబ్రిటీలు, ఇన్‌ఫ్లుయెన్సర్ కంటెంట్ దే శంలో ప్రతిరోజూ లక్షలాది మందికి దర్శనమిస్తుండటంతో ఇటువంటి నకిలీలు తక్షణమే వ్యాప్తి చెందుతాయి'అని మ్యా కఫీ నివేదిక వివరించింది. భారత్‌లోని సెలబ్రిటీ సంస్కృతి, కోట్లాదిగా ఉన్న ఆన్‌లైన్ యూజర్లు వెరసి ఈ ముప్పును మరింత పెంచుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది.

# ఏఐ సృష్టికర్తకే తప్పని అభద్రతా భావం

కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్న ఓపెన్‌ఏఐ అధినేత సామ్ ఆల్ట్‌మాన్ తన సొంత ఉత్పత్తిపైనే సంచలన వ్యాఖ్యలు చేశారు. యాపిల్ కంప్యూటర్ల (మ్యాక్) కోసం ఓపెన్‌ఏఐ కొత్తగా 'కోడెక్స్' స్టాండలోన్ యాప్‌ను విడుదల చేసిన తరుణంలో ఆయన తన వ్యక్తిగత అనుభవాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ఇటీవల కోడెక్స్ టూల్‌ను ఉపయోగించి ఆల్ట్‌మాన్ స్వయంగా ఒక అప్లికేషన్‌ను రూపొందించారు. ఆ ప్రక్రియలో భాగంగా కొన్ని మార్పుల కోసం ఏఐని సలహాలు అడగగా అది ఇచ్చిన ఐడియాలు ఆయన ఊహించిన దానికంటే అద్భుతంగా ఉన్నాయట. ఈ విషయాన్ని ఎక్స్(గతంలో ట్విట్టర్)లో పేర్కొంటూ.. 'ఏఐ ఇచ్చిన ఐడియాలు చూసిన సమయంలో నేను కొంచెం పనికిరాని వాడినని (ఖంవశ్రీవం) భావించాను. అది నన్ను కొంత విచారానికి గురిచేసింది' అని ఆయన నిజాయితీగా ఒప్పుకున్నారు. ఒక ఏఐ సృష్టికర్త తాను చేసిన యాప్ ఇచ్చిన సమాధానం చూసి అభద్రతకు లోనవ్వడం ఇప్పుడు టెక్ వర్గాల్లో చర్చనీయాంశమైంది.




## కోడెక్స్ మాక్ యాప్

ఓపెన్‌ఏఐ విడుదల చేసిన ఈ కొత్త మాక్ యాప్ డెవలపర్ల పనితీరును పూర్తిగా మార్చేయనుంది. దీని ప్రత్యేకతలు గమనిస్తే.. ఒకేసారి ఒక చాట్‌బాట్‌తో కాకుండా సమాంతరంగా ఒకటి కంటే ఎక్కువ ఏఐ ఏజెంట్లతో పని చేయవచ్చు. కోడింగ్ కష్టాలను తగ్గించి డెవలపర్లు తమ ఆలోచనలను సులభంగా అమలు చేసేలా ఈ యాప్ రూపొందించినట్లు చెప్పారు. ఈ ఏఐ ఏజెంట్లు కేవలం సలహాలు ఇవ్వడమే కాకుండా వినియోగదారు తరఫున కోడ్ రాయడం, దాన్ని మెరుగుపరచడం, ఇమేజ్ జనరేషన్ వంటి పనులను కూడా చేయగలవు.

## మార్కెట్‌లో పెరుగుతున్న పోటీ

గత నెలలో దాదాపు ఒక మిలియన్ మంది డెవలపర్లు కోడెక్స్‌ను ఉపయోగించినట్లు ఓపెన్‌ఏఐ వెల్లడించింది. ఆంత్రోపిక్, కర్సర్ వంటి సంస్థల నుంచి గట్టి పోటీ ఎదురవుతున్న నేపథ్యంలో యాపిల్ వినియోగదారుల కోసం ఈ ప్రత్యేక యాప్‌ను తీసుకురావడం వ్యూహాత్మక అడుగుగా కనిపిస్తోంది.

## వినియోగదారులకు బంపర్ ఆఫర్

ప్రస్తుతం కోడెక్స్ సేవలు ఓపెన్‌ఏఐ ప్లస్, ప్రో, ఎంటర్‌ప్రైజ్ సబ్‌స్క్రిప్షన్లు ఉన్నవారికి అందుబాటులో ఉన్నాయి. అయితే ఈ కొత్త యాప్ విడుదల సందర్భంగా ఉచిత వినియోగదారులకు కూడా పరిమిత కాలం పాటు కోడెక్స్ యాక్సెస్‌ను కల్పిస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. అలాగే ఇప్పటికే ఉన్న పెయిడ్ యూజర్లకు రేట్ లిమిట్స్ రెట్టింపు చేసింది.

# 'భారత్-విస్తార్'తో డిజిటల్ అండ!




భారతీయ వ్యవసాయ రంగంలో సాంకేతిక విప్లవానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. విడివిడిగా ఉన్న వ్యవసాయ పరిశోధనలను, డేటాను ఏకీకృతం చేస్తూ కృత్రిమ మేధ (ఏఐ) ఆధారంగా రైతులకు నేరుగా సలహాలు అందించేలా 'భారత్-విస్తార్' అనే సరికొత్త డిజిటల్ వ్యవస్థను రూపొందించింది. అగ్రిస్టాక్ పోర్టల్స్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐకార్) ప్యాకేజీలను ఏఐ సిస్టమ్‌లతో అనుసంధానించడం ద్వారా సాగును మరింత లాభసాటిగా మార్చడమే దీని ప్రధాన లక్ష్యం.

ఏఐ టూల్ ఎందుకు?

ప్రస్తుతం మన దేశంలో అనేక ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, స్టార్టప్‌లు విత్తన అభివృద్ధి నుంచి సప్లై చైన్ వరకు వేర్వేరు ప్రాజెక్టులపై పనిచేస్తున్నాయి. అయితే ఈ సమాచారం అంతా ఒకే చోట లేకపోవడం వల్ల ఆశించిన ఫలితాలు అందడం లేదు. భారత్-విస్తార్ ద్వారా ఈ వనరులన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకొస్తారు. అగ్రిటెక్ స్టార్టప్‌లు, పరిశోధనా సంస్థలు ఉత్పత్తి చేసే భారీ డేటాను ఏఐ విశ్లేషించి రైతులకు అర్థమయ్యేలా వివరిస్తుంది.

## రైతులకు చేకూరే ప్రయోజనాలు

దీని ద్వారా సాధారణ సమాచారం కంటే నిర్దిష్టమైన, ధ్రువీకరించిన శాస్త్రీయ సలహాలు రైతులకు అందనున్నాయి. ఐకార్ శాస్త్రీయ పరిశోధనలను నేరుగా డిజిటల్ రికార్డులతో అనుసంధానించడం ద్వారా పొలంలోని పరిస్థితిని బట్టి సలహాలు అందుతాయి. సంక్లిష్టమైన శాస్త్రీయ డేటాను రైతులకు వారి స్థానిక భాషల్లోనే సులువుగా అర్థమయ్యేలా ఈ ఏఐ టూల్ సర్వీసులు అందిస్తుంది. కరువు, వరదలు లేదా తెగుళ్ల దాడుల గురించి అగ్రిస్టాక్ ద్వారా ముందస్తుగా హెచ్చరికలు అందుతాయి. ఇది కేవలం సమాచారానికే పరిమితం కాకుండా ప్రభుత్వ పథకాల అమలు, రుణాలు అందజేయడం, బీమా సేవలను వేగవంతం చేయడానికి సహాయపడుతుంది.

## ప్రైవేట్ సంస్థలకు భాగస్వామ్యం

ఈ వ్యవస్థ కేవలం ప్రభుత్వానికే పరిమితం కాదు. యూనిఫైడ్ ఫార్మర్ సర్వీస్ ఇంటర్ ఫేస్ (యూఎఫ్ఎస్ఐ), ఏపీఐల ద్వారా ప్రైవేట్ కంపెనీలు, స్టార్టప్‌లు కూడా ఈ ప్లాట్‌ఫారమ్‌తో అనుసంధానం కావచ్చు. దీనివల్ల మార్కెట్ కనెక్షన్లు మెరుగుపడటమే కాకుండా రైతులకు మరిన్ని వినూత్నమైన సేవలు అందుబాటులోకి వస్తాయి.

## డేటా భద్రతకు ప్రాధాన్యం

రైతుల డేటా విషయంలో ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చింది. డేటాపై పూర్తి హక్కు రైతుకే ఉంటుంది. ఐటీ చట్టం, ఆధార్ చట్టం ప్రకారం ఈ సమాచారం భద్రంగా ఉంటుంది. ఏదైనా ప్రైవేట్ సంస్థ రైతు డేటాను యాక్సెస్ చేయాలంటే కచ్చితంగా ఆ రైతు నుంచి ముందస్తు అనుమతి పొందాల్సి ఉంటుంది.

# స్మార్ట్ గ్లాసెస్... సో డేంజర్!

## ఉమెన్ సేఫ్టీ

సరికొత్త సాంకేతికతలో స్మార్ట్ గ్లాసెస్ ట్రెండ్ ఒకటి. హ్యాండ్స్--ఫ్రీ సెల్ఫీల నుంచి ఇన్‌స్టంట్ ట్రాన్సాక్షన్స్ వరకు స్మార్ట్ గ్లాసెస్ ఉపయోగాలు ఉన్నాయి. ఆ ఉపయోగాల మాట ఎలా ఉన్నా... మహిళల ప్రైవసీకి సంబంధించి స్మార్ట్ గ్లాసెస్ బ్యాడ్ గ్లాసెస్‌గా తయారయ్యాయి. స్మార్ట్‌గ్లాసెస్‌తో మహిళల వీడియోలు తీసి వివిధ సైట్‌లలో అప్‌లోడ్ చేస్తున్నారు. మహిళలకు తెలియకుండా స్మార్ట్‌గ్లాసెస్ కెమెరాతో వీడియోలు తీయడం అనేది యూఎస్, యూకేలలో ప్రమాదకరమైన ట్రెండ్‌గా మారింది... బస్‌స్టాప్‌లో నిలబడినప్పుడో, ఏ షాపింగ్ మాల్‌లోనో ఉన్నప్పుడో స్మార్ట్‌గ్లాసెస్ ధరించిన వ్యక్తి మీ దగ్గరకి వచ్చి... 'హాయ్ అండీ... మిమ్మల్ని ఎక్కడో చూసినట్లుగా ఉంది' అని మాట కలిపి చాలాసేపు మాట్లాడవచ్చు.

చివరికి... 'ఒకరి పోలికలతో ఒకరు ఉండడం సహజమే కదండీ. నేను పొరబడ్డాను...సారీ...' అంటాడు. 'భలేవారండీ, ఈ మాత్రం దానికి సారీ ఎందుకు!' అని మనం అంటాం.

## కట్ చేస్తే...

కొన్ని రోజుల తరువాత మీ వీడియో ఇన్‌స్టాగ్రామ్‌లోనో, టిక్‌టాక్‌లోనో కనిపించవచ్చు. షాక్‌కు గురి చేయవచ్చు. అభ్యంతరకరమైన సైట్స్‌లోనూ కనిపించి మిమ్మల్ని ఆందోళనకు గురి చేయవచ్చు. 'అసలు.. నా వీడియో ఈ సైట్‌లోకి ఎలా వచ్చింది!' అని ఆలోచిస్తుండగా మీతో మాట్లాడిన వ్యక్తి గుర్తుకు వస్తాడు. 'నాతో మాట్లాడింది నిజమేగానీ. అతడి చేతిలో సెల్‌ఫోన్‌లాంటిదేమీ కనిపించలేదే!' అని అతడికి క్లీన్ సర్టిఫికెట్ ఇస్తారు. నిజానికి ఆ వీడియో సృష్టికర్త అతడే!

అతనం పెట్టుకున్న స్మార్ట్‌గ్లాసెస్ కేవలం గ్లాసెస్ మాత్రమే కాదు. అందులో కెమెరా కూడా ఉంటుంది. యూఎస్, యూకేలలో 'స్మార్ట్ గ్లాసెస్ బాధితులు' ఎంతోమంది ఉన్నారు. సాంకేతికతలో మరో ముందుడుగుగా 'స్మార్ట్ గ్లాసెస్' వచ్చాయి. హ్యాండ్స్--ఫ్రీ సెల్ఫీలు, ఇన్‌స్టంట్ ట్రాన్సాక్షన్స్, వాయిస్--యాక్టివేటెడ్ అసిస్టెంట్స్‌లాంటి సదుపాయాల మాట ఎలా ఉన్నా కొన్ని సందర్భాలలో ఇవి మహిళల పాలిట పీడకలగా మారుతున్నాయి.

## భయపడవద్దు

గత నెల ఇంగ్లాండ్‌లో ఓ నలభై ఏడేళ్ల మహిళ ఒక వ్యక్తిని కోర్టుకు లాగింది. ఇంతకీ ఆ వ్యక్తి చేసిన నేరం ఏమిటి? ఒక హోటల్లో ఆమెకు తెలియకుండా తన స్మార్ట్‌గ్లాసెస్‌తో అభ్యంతరకరమైన రీతిలో వీడియో తీయడానికి ప్రయత్నిస్తుంటే ఆమెకు అనుమానం వచ్చి, అతడిపై పోలీసులకు ఫిర్యాదు చేసి కోర్టుకు లాగింది. కొద్దిమంది బాధితులు మాత్రం 'నలుగురికి తెలిస్తే పరువు పోతుంది' అనుకుంటూ బ్లాక్‌మెయిల్ చేసే వారి బెదిరింపులకు లొంగిపోతున్నారు. వారు ఎంత డిమాండ్ చేస్తే అంత సొమ్ము ఇచ్చేస్తున్నారు. సూపర్ మార్కెట్‌కు వెళ్లిన తనను అపరిచితుడు ఎవరో రే--బాన్ మెటా స్మార్ట్ గ్లాసెస్‌తో అభ్యంతర కరమైన రీతిలో వీడియో తీశాడని ఒక మహిళ ఆన్‌లైన్‌లో కన్నీరు మున్నీరు అయింది. 'ఎవరో చేసిన దుర్మార్గమైన పనికి మానసికంగానే కాదు, శారీరకంగా కూడా బలహీన పడిపోయాను' అని 'ఎక్స్'లో చేసిన పోస్ట్‌లో వెల్లడించింది ఆ బాధిత మహిళ.



## ఆ లైట్ వెలగక పోవచ్చు కూడా!

సార్ట్‌ఫోన్ కెమెరా తో ఎవరైనా షూట్ చేస్తుంటే వెంటనే గమనించి అడ్డుకోవచ్చు. అయితే స్మార్ట్ గ్లాసెస్‌తో రికార్డ్ చేస్తున్న విషయం తెలియకపోవడం వల్ల ప్రమాదాన్ని పసిగట్టలేము. స్మార్ట్ గ్లాసెస్ విషయానికి వస్తే, ఉదాహరణకు మెటా ప్రాడక్ట్ రే--బాన్ స్మార్ట్ గ్లాసెస్‌ను తీసుకుంటే...రికార్డింగ్ చేస్తున్నప్పుడు గ్లాసెస్‌లోని తెల్లటి చిన్న ఎల్ఈడి ఇండికేటర్ వెలుగుతుంది. ఈ లైట్ ఆధారంగా వీడియో రికార్డింగ్ జరుగుతున్న విషయం తెలుసుకోవచ్చు. అయితే ఈ లైట్ పగటి వెలుగులో, ప్రకాశవంతమైన పరిసరాలలో అంతగా కనిపించదు. కొందరు ఈ లైట్ కనిపించకుండా కూడా మ్యానేజ్ చేస్తున్నారు. కొన్ని గ్లాసెస్‌కు రికార్డింగ్ ఇండికేటర్ లేకపోవడం వల్ల అక్రమంగా వీడియో తీస్తున్నవారి పని మరింత సులువు అవుతుంది. ముఖ్యంగా తక్కువ ధరల్లో వచ్చే చైనీస్ మోడల్స్‌లో ఈ ఫీచర్ కనిపించడం లేదు. స్మార్ట్ గ్లాసెస్‌లోని ఎల్ఈడి లైట్ ఎందుకు వెలుగుతుందనేది చాలామందికి తెలియక పోవడం వల్ల అనుమానం రావడం లేదు. యూఎస్, యూకేలలో ప్రైవసీ చట్టాలు రకరకాలుగా ఉన్నాయి. కొన్ని ప్రాంతాలలో బహిరంగ ప్రదేశాలలో వీడియోలు తీయడం నేరం కాదు. మనకు తెలియకుండానే కేఫ్, మెట్రోస్టేషన్, పార్క్, ఆలయం సమీపంలో ఎవరైనా వీడియో షూట్ చేసి ఉండవచ్చు. ఆ వీడియోలో మనం ఉన్నామా లేదా అని తెలుసుకోవడానికి, ఫుటేజి తీసివేయాలని డిమాండ్ చేయడానికి చట్టపరమైన అధికారం లేదు. అయితే ఇతరులు అభ్యంతరం చెప్పినప్పుడు రికార్డింగ్ నిలిపివేయాలని టెక్ కంపెనీలు చెప్పవచ్చు. యూఎస్, యూకేలలోనే కాదు మన దేశంలోనూ స్మార్ట్‌గ్లాసెస్ దుర్వినియోగానికి సంబంధించిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయి.

## పరిష్కారం లేదా?

'అవగాహన, అప్రమత్తతే సమస్యకు పరిష్కారం' అంటున్నారు టెక్ నిపుణులు. 'సందేహంతో ఉండాలి. అప్రమత్తంగా ఉండాలి. అనుమానంగా అనిపిస్తే సమాచారం ఇవ్వాలి' అని కూడా చెబుతున్నారు. కెమెరాలు ఉన్న అన్ని స్మార్ట్‌గ్లాసులలోనూ స్పష్టమైన లైట్లు, సంకేతాలు ఉండవనే విషయం తెలుసుకోవాలి.

## డేంజర్ ట్రెండ్!

యూఎస్. యూకేలలో స్మార్ట్ గ్లాసెస్ కెమెరాలను ఉపయోగించి మహిళలకు తెలియకుండా వారి వీడియోలు తీసి. వివిధ సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేయడం అనేది ప్రమాదకరమైన ధోరణిగా మారింది. వీడియో ఫుటేజీని సైకలాజికల్ మేనిప్యులేషన్ కోసం ఉపయోగించే ప్రమాదకరమైన ధోరణి పెరిగింది. 'నాకు తెలియకుండానే నా వీడియోను చిత్రీకరించి, ఏదో సైట్‌లో పోస్ట్ చేశారు. ఆ తరువాత నేను పడిన ఇబ్బందులు ఇన్నీ అన్నీ కావు. ఎంత దారుణం ఇది!' అంటూ న్యూయార్క్‌లో ఉండే కెసీ జనంజని కళ్లనీళ్ల పర్యంతం అయింది. 'ఈ పని వారు యాదృచ్ఛికంగా, సరదా కోసం చేశారనుకోవడం లేదు. విషపూరిత ఆలోచనలతోనే చేస్తున్నారు' అంటుంది కెసీ.

## సత్య నికేతన్ ఘటనపై హైకోర్టు సీరియస్ : యజమాని అరెస్ట్



న్యూఢిల్లీ: దేశ రాజధాని నగరంలో బహుళ అంతస్తుల పీజీ భవనం కూలిపోయిన తీవ్ర విషాదాన్ని నింపింది. ఢిల్లీలోని సత్య నికేతన్ ప్రాంతంలో కనీసం ఏడుగురు మరణించిన, పలువురు గాయపడిన ఘటనలో పరారీలో ఉన్న భవన యజమాని హరిరామ్ గుప్తాను రాజస్థాన్‌లో పోలీసులు అరెస్ట్ చేశారు. మరోవైపు ఘటనపై ఉన్నత స్థాయి విచారణ జరపాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. చదువు లేదా ఉద్యోగం కోసం నగరానికి బయటి ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వసతి గృహాల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని కోర్టు పేర్కొంది.ఢిల్లీ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ సమీపంలో ఉన్న ఈ బాలుర పీజీలో ఎక్కువగా కేరళ, హర్యానా, ఉత్తర ప్రదేశ్‌లకు చెందిన విద్యార్థులు నివసిస్తున్నారు. పాత భవనంలో మరమ్మతులు చేస్తుండగా, బేస్‌మెంట్‌లో నీరు చేరడంతో భవనం బలహీనపడి కూలి పోయినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈ ఘటన తర్వాత పరారైన పీజీ యజమాని హరిరామ్ గుప్తాను రాజస్థాన్‌లో అదుపులోకి తీసుకున్నారు. శిథిలాల నుంచి ఇప్పటివరకు 12 మందిని వెలికితీశారు. వారిలో ఏడుగురు మరణించగా, మిగిలిన ఐదుగురు గాయపడి చికిత్స పొందుతున్నారు. ప్రమాదం నేపథ్యంలో ఢిల్లీ వ్యాప్తంగా ఐదు అంతస్తులు ఉన్న భవనాలన్నింటినీ తక్షణమే సీల్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మరోవైపు ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా ప్రమాద స్థలాన్ని సందర్శించి సహాయక చర్యలను పరిశీలించారు. బాధ్యులైన ఎంసీడీ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పక్కనే ఉన్న ప్రమాదకరమైన మరొక భవనాన్ని కూడా కూల్చివేయనున్నట్లు వెల్లడించారు. ఎన్డీఆర్ఎఫ్ , ఫైర్ సర్వీసెస్, పోలీసులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఈ పరిస్థితిని కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా ప్రధాని కార్యాలయం నిశితంగా పరిశీలిస్తున్నాయి.

## 36000 అడుగుల ఎత్తులో హై టెన్షన్..
# విమానం ఇంజిన్ షట్‌డౌన్!



తిరువనంతపురం: కేరళలోని కొచ్చి విమానాశ్రయం నుంచి అబుదాబి బయలుదేరిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానానికి గాల్లోనే ఇంజిన్ సమస్య తలెత్తింది. విమానం 36 వేల అడుగుల ఎత్తులో ప్రయాణిస్తుండగా ఓ ఇంజిన్‌లో ఆయిల్ పరిమాణం వేగంగా పడిపోవడంతో పాటు.. ఆయిల్ ప్రెజర్ ప్రమాదకర స్థాయికి చేరింది. పరిస్థితిని గమనించిన పైలట్లు అప్రమత్తమై అబుదాబి ప్రయాణాన్ని రద్దు చేసి విమానాన్ని తిరిగి కొచ్చికి మళ్లించారు. దీంతో ప్రయాణికుల్లో కొద్దిసేపు తీవ్ర ఆందోళన నెలకొంది. వివరాల మేరకు.. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన బోయింగ్ 737 విమానం IX 415 కొచ్చి నుంచి అబుదాబికి బయలుదేరింది. సుమారు 50 నిమిషాల పాటు ప్రయాణించిన తర్వాత.. విమానం 36 వేల అడుగుల ఎత్తులో ఉండగా పైలట్, కో-పైలట్ ఇంజిన్-1లో ఆయిల్ పరిమాణం వేగంగా తగ్గుతున్నట్లు గుర్తించారు. అదే సమయంలో ఆయిల్ ప్రెజర్ కూడా ప్రమాదకర స్థాయికి చేరినట్లు సమాచారం. పరిస్థితిని అంచనా వేసేందుకు సిబ్బంది ఖీ=ఐజుజ అనే నిర్ణయాత్మక విధానాన్ని అనుసరించారు. అయితే ఆయిల్ పరిమాణం తగ్గడం ఆగకపోవడంతో పరిస్థితి మరింత తీవ్రంగా మారే అవకాశం ఉందని భావించారు. దీంతో అబుదాబి వెళ్లడం కంటే విమానాన్ని తిరిగి కొచ్చికి తీసుకురావడమే సురక్షితమని నిర్ణయించారు. ఆయిల్ ప్రెజర్ ప్రమాదకర స్థాయికి చేరుకోవడంతో ఇంజిన్-1ను ఆపివేయాల్సి వచ్చింది. అనంతరం విమానాన్ని సురక్షితంగా కొచ్చి వైపు మళ్లించారు. చివరకు కొచ్చి అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానం సురక్షితంగా ల్యాండ్ కావడంతో ప్రయాణికులు, సిబ్బంది ఊపిరిపీల్చుకున్నారు. విమాన సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రమాదాన్ని ముందుగానే గుర్తించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఇంజిన్‌లో ఆయిల్ పరిమాణం వేగంగా పడిపోవడం వంటి కీలక సంకేతాలను గమనించిన వెంటనే పైలట్లు తీసుకున్న నిర్ణయం విమానాన్ని సురక్షితంగా తిరిగి ల్యాండ్ చేయడంలో కీలకంగా మారింది.

## మాంసాహారం వండేవారిపై ధీరేంద్ర శాస్త్రి సంచలన వ్యాఖ్యలు



హౌరా: పశ్చిమ బెంగాల్‌లో దుర్గాపూజ సందర్భంగా మండపాల వెనుక మాంసాహార వంటకాలు తయారు చేయడంపై బాగేశ్వర్ ధామ్‌కు చెందిన ధీరేంద్ర శాస్త్రి అభ్యంతరం వ్యక్తం చేశారు. హౌరాలో నిర్వహించిన హనుమాన్ కథాశ్రవణంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నవరాత్రులు ప్రారంభమైనప్పుడు దుర్గాపూజ కోసం పలు ప్రాంతాల్లో భారీ మండపాలు ఏర్పాటు చేస్తారని ధీరేంద్ర శాస్త్రి తెలిపారు. అయితే కొన్ని చోట్ల మండపాల వెనుక లేదా వేదికల పక్కన మాంసాహారం, ఇతర రకాల ఆహార పదార్థాలను వండుతుంటారని, ఇలా చేయడం తనకు నచ్చదని అన్నారు. ఈసారి నవరాత్రుల సందర్భంగా ఇలాంటి ఆహారాన్ని మండపాల వెనుక తయారు చేసే వారిని బహిష్కరించాలని బెంగాల్ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. మతపరమైన విశ్వాసాలను పాటిస్తున్నామని చెప్పుకుంటూ దుర్గాపూజ మండపాల వెనుక మాంసాహారం తయారు చేసే వారిని తాను మతపరమైన వ్యక్తులుగా భావించబోనని అన్నారు. అలాంటి వారిని కపటులు అని పిలుస్తామని వ్యాఖ్యానించారు. నవరాత్రుల సమయంలో హిందువులు మేల్కొని ఇలాంటి వ్యక్తులను బహిష్కరించాలని ధీరేంద్ర శాస్త్రి పిలుపునిచ్చారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. పశ్చిమ బెంగాల్‌లో దుర్గాపూజను భారీ స్థాయిలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వైభవంగా మండపాలు ఏర్పాటు చేస్తారు.

## 'ఇది తెలంగాణ మహిళా లోకానికి జరిగిన అవమానం'

హైదరాబాద్: తాము నిరసన తెలిపే క్రమంలో పోలీసుల బలగం అత్యంత దుర్మార్గంగా వ్యహరించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. పోలీసులు ఎంత దుర్మార్గంగా వ్యవహరించారో ప్రజలంతా చూశారని మండిపడ్డారు. ప్రధానంగా సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిల పట్ల పోలీసులు అత్యంత అమానుషంగా వ్యవహరించారన్నారు. పోలీసు చర్యలతో సబితా ఇంద్రారెడ్డి కన్నీరు పెట్టుకున్నారన్నారు. సోమవారం, సెప్టెంబర్ 7వ తేదీ తెలంగాణ అసెంబ్లీ వాయిదా పడిన అనంతరం తెలంగాణ భవన్ నుంచి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ' ఇది శాసన సభ కాదు.. దుశ్శాసన సభ. లోక్‌సభకు రాహుల్ గాంధీ టీషర్ట్ వేసుకుని వెళ్తున్నారు. మేం టీ షర్ట్‌లు వేసుకుంటే తప్పేంటి.. ఏ రూల్ ప్రకారం అడ్డుకుంటున్నారు. పార్లమెంటరీ, అన్ పార్లమెంటరీ డిసైడ్ చేయడానికి డీసీపీ ఎవరు?, మహిళా నేతలపై పోలీసులు దుర్మార్గంగా వ్యవహరించారు. సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిల పట్ల పోలీసులు అమానుషంగా ప్రవర్తించారు. ప్రజల తరఫున గొంతు వినిపించడం మా హక్కు. స్పీకర్ వివక్ష చూపడం తగదు. సీఎంను విమర్శిస్తే మైక్ ఇవ్వను అని స్పీకర్ అనడం ఏంటి?, ప్రజలపై చేసే దౌర్జన్యాలు, దోపిడీ, అరాచకాలపై సభలో నిలదీస్తాం. ఈ రోజు జరిగిన ఘటనకు బాధ్యుడు సీఎం రేవంత్. సీఎం రేవంత్ బాధ్యత తీసుకుని క్షమాపణ చెప్పాలి. సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలకు సీఎం రేవంత్ క్షమాపణలు చెప్పాలి. తెలంగాణ మహిళా లోకానికి ఇవాళ అవమానం జరిగింది' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# చిన్న కథ కాదుగా! రాహుల్ నుంచి కేటీఆర్ దాకా..

రాజకీయ నాయకుడంటే ఒకప్పుడు ఖద్దరు, తెల్లటి కుర్తా, పైజామా.. లేదంటే ధోవతి, షర్టు గుర్తొచ్చేవి. కానీ ఇప్పుడు సీన్ మారింది. రంగురంగుల దుస్తులు.. అందునా టీషర్టు కూడా రాజకీయ నాయకుడి ఆయుధంగా మారింది. సభలోకి వెళ్లే దుస్తుల దగ్గర నుంచి.. పార్టీ మీటింగ్‌లు, ప్రజల్లోకి వెళ్లే టైంలోనూ.. వాళ్ల వస్త్రధారణ వైవిధ్యంలో ఒక్కో రాజకీయ సందేశం కనిపిస్తోంది. తాజాగా తెలంగాణ రాజకీయాలను నల్ల టీషర్టు ఒక్కసారిగా కుదిపేసింది. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల తొలిరోజు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్ల టీషర్టులు ధరించి నిరసనకు దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో హామీలు నెరవేర్చలేదన్నది వారి ఆరోపణ. టీషర్టులపై కూడా అదే సందేశాన్ని ముద్రించారు. కేటీఆర్, హరీష్‌రావు ఇలా చాలామంది నేతలు ఆ పని చేశారు. అయితే అసెంబ్లీ గేటు వద్ద పోలీసులు వారిని అడ్డుకున్నారు. నల్ల టీషర్టులతో లోపలికి అనుమతించబోమని చెప్పడంతో ఉద్రిక్తత నెలకొంది. టీషర్టు ధరించి వస్తే తప్పేంటని? ఆ తర్వాత బీఆర్ఎస్ సైతం పోలీసులను, ప్రభుత్వానికి ప్రశ్నలు సంధిచింది. అయితే ఇక్కడ వాళ్లు వేసిన నల్ల టీషర్టు కేవలం దుస్తులు కాదు.. నిరసనకు కనిపించే గుర్తు. ఒకే రంగు, ఒకే సందేశం ఉన్న టీషర్టులతో పెద్ద సంఖ్యలో నేతలు కనిపిస్తే.. అది రాజకీయంగా ఒక విజువల్ స్టేట్‌మెంట్‌గా మారింది. నిజంగా పోలీసులు చెబుతున్నట్లు టీషర్టులు వేసుకుంటే సభలోకి అనుమతించకూడదా?..




### రాహుల్ గాంధీ.. తెల్ల టీషర్టే ఎందుకు?

టీషర్టు రాజకీయాల్లో జాతీయ స్థాయిలో ఎక్కువగా కనిపించే పేరు రాహుల్ గాంధీ. భారత్ జోడో యాత్ర నుంచి ఆయన తెల్ల టీషర్టు దాదాపు ఆయన రాజకీయ గుర్తింపులో భాగమైపోయింది. రాహుల్ స్వయంగా తెల్ల టీషర్టు తనకు 'పారదర్శకత, సరళత'ను సూచిస్తుందని చెప్పారు. ఇది కేవలం సౌకర్యం కోసం వేసుకునే దుస్తులా? అంటే కాదు. రాజకీయ విశ్లేషణల్లో రాహుల్ తెల్ల టీషర్టును యువతతో కనెక్ట్ అయ్యే ఇమేజ్, సాధారణ మనిషికి దగ్గరగా కనిపించే ప్రయత్నంగా కూడా చూస్తున్నారు. కాంగ్రెస్ రాజకీయాల్లో సంప్రదాయ ఖద్దరు ఇమేజ్‌కు భిన్నంగా.. మరింత క్యాజువల్ లుక్‌ను ఆయన తన బ్రాండ్‌గా మార్చుకున్నారు. అదే రాహుల్ సందర్భంలో రంగు మారితే.. సందేశం కూడా మారింది. అంబేద్కర్ అంశంపై నిరసన సమయంలో ఆయన నీలం టీషర్టు ధరించడం కూడా రాజకీయ సంకేతంగా చర్చకు వచ్చింది. పార్లమెంట్ బయట నిరసన సమయంలో నల్ల టీషర్టు ధరించడం, ఇతర కార్యక్రమాలకు ఆయా సందర్భాలను బట్టి కలర్ మార్చడం కూడా ఇదే కోవలోకి వస్తోంది.

### ఉదయనిధికి టీషర్టే బ్రాండ్!

తమిళనాడు ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ కూడా టీషర్టును తన రాజకీయ ఇమేజ్‌లో భాగం చేసుకున్నారు. ముఖ్యంగా డీఎంకే యువజన విభాగం లోగోతో కూడిన టీషర్టుల్లో ఆయన తరచూ కనిపిస్తారు. టీషర్టు ద్వారా యువతకు దగ్గరగా కనిపించడం, పార్టీ యువజన విభాగంతో తన అనుబంధాన్ని చూపించడం ఇందులోని రాజకీయ కోణం. పార్టీ కార్యక్రమాలకే కాదు.. అధికారంలో ఉన్నప్పుడు కూడా ఆయన వస్త్రధారణ ఒక దశలో వివాదంగా మారింది. 2024లో ప్రభుత్వ కార్యక్రమాల్లో టీషర్టు, జీన్స్ ధరించడంపై ఆయనపై మద్రాస్ హైకోర్టులో పిటిషన్ కూడా దాఖలైంది. టీషర్టు అధికారిక దుస్తుల కిందకు వస్తుందా? అనే అంశంపై కోర్టు ప్రశ్నలు లేవనెత్తింది.

### ఇది తెలుసా? ఆ ఎమ్మెల్యేను బయటకు పంపారు

టీషర్టుపై రాజకీయ సందేశాన్ని ముద్రించుకోవడం కొత్తేమీ కాదు. కర్ణాటకలో హిందీ భాష వ్యతిరేక ఉద్యమ సమయంలో రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు సైతం నినాదాలతో కూడిన టీషర్టులను ప్రచార సాధనంగా ఉపయోగించారు. 2021లో గుజరాత్ అసెంబ్లీలో ఎమ్మెల్యే విమల్ చుడాసమా టీషర్టు, జీన్స్‌తో రావడం కూడా అప్పట్లో చర్చకు వచ్చింది. తీవ్ర అభ్యంతరాల నేపథ్యంలో చివరకు ఆయనను సభ నుంచి బయటకు పంపారు.

### టీషర్టు.. ఇంత పవర్‌ఫుల్లా?

దీనికి ప్రధానంగా మూడు కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి.. యువత కనెక్ట్. రాజకీయ నాయకుడు కూడా మనలాగే టీషర్టు వేసుకుంటే.. అతడు 'నేత' కంటే 'మనలో ఒకడు' అనే భావన కలిగించవచ్చు. పైగా ఈ జెన్‌జీ ఉద్యమాల నేపథ్యంలో ఇది బాగా సింక్ అవుతోంది కూడా. రెండోది.. నిరసనకు సులభమైన గుర్తు. నల్ల టీషర్టు, నీలం టీషర్టు, నినాదాలు ముద్రించిన టీషర్టులు.. సభలోనైనా, రోడ్డుపైనైనా వెంటనే దృష్టిని ఆకర్షిస్తాయి. మూడు.. పొలిటికల్ బ్రాండింగ్. ఒకే రంగు, ఒకే డిజైన్, ఒకే నినాదంతో వందల మంది కనిపిస్తే అది కళ్లకు కనిపించే ప్రచారంగా మారుతుంది. ఇక కంఫర్ట్ అనేది ఆయా నేతలకు ప్రధానంగా కనిపిస్తోంది. అందుకే ఇప్పుడు రాజకీయాల్లో టీషర్టు కేవలం దుస్తులు కాదు.. ఒక స్టేట్‌మెంట్. ఎవరు ఏ రంగు వేసుకున్నారు? దానిపై ఏం రాశారు? ఎక్కడ వేసుకున్నారు? అనే దానికీ రాజకీయ అర్థం వెతికే పరిస్థితి వచ్చింది. తాజాగా తెలంగాణ అసెంబ్లీ గేటు దగ్గర బీఆర్ఎస్ టీషర్టు వివాదం.. ఈ 'టీషర్టు పాలిటిక్స్'కు మరో ఉదాహరణగా నిలిచింది.

# చైనా బిలియన్ల ప్రాజెక్టు.. పెద్ద పరీక్ష పెట్టిన నేపాల్ వరద

హిమాలయాల్లో ప్రకృతి విలయం సృష్టించిన ప్రతిసారీ అక్కడి భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులపై ప్రశ్నలు తలెత్తుతూనే ఉన్నాయి. తాజాగా నేపాల్-చైనా సరిహద్దులో సంభవించిన భారీ వరద కూడా అలాంటి ప్రశ్నలనే ముందుకు తెచ్చింది. ఆగస్టు 26న హిమనదం కూలిపోవడంతో వచ్చిన వరదల్లో నేపాల్‌లోని రసువా ప్రాంతంతోపాటు చైనా వైపున్న గ్యిరాంగ్ సరిహద్దు ప్రాంతం తీవ్రంగా దెబ్బతింది. ఒకప్పుడు రద్దీగా ఉండే ఈ సరిహద్దు వాణిజ్య కేంద్రం.. ఇప్పుడు బురద, శిథిలాల కుప్పగా మారింది. ఆకస్మిక వరదలతో అతలాకుతలమైన గ్యిరాంగ్.. చైనా-నేపాల్ ప్రతిపాదిత రైల్వే మార్గంలో కీలకమైన సరిహద్దు ప్రాంతం. ఇక్కడి నుంచే రైల్వే నేపాల్‌లోకి ప్రవేశించి, రసువా మీదుగా కాఠ్‌మాండూకు చేరేలా ప్రణాళిక ఉంది. చైనా ప్రతిపాదించిన ఈ రైల్వేను బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ (బీఆర్ఐ)లో భాగంగా అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే చైనా నుంచి నేపాల్‌కు నేరుగా రైలు కనెక్టివిటీ ఏర్పడుతుంది. ఇరుదేశాల మధ్య వాణిజ్యం, రాకపోకలకు ఇది కీలకమైన మార్గంగా మారుతుందని అంచనా.

### అంత ఈజీనా?

ఖాట్మాండు-గ్యిరాంగ్ రైల్వే ప్రాజెక్టు సాధారణ రైల్వే మార్గం కాదు. నేపాల్ పరిధిలో సుమారు 72 కిలోమీటర్ల మేర ఈ లైన్ నిర్మించాల్సి ఉంటుంది. కానీ పర్వత ప్రాంతం కావడంతో ఇందులో దాదాపు 98.5 శాతం మార్గం సొరంగాలు లేదంటే వంతెనల మీదుగానే నిర్మించాల్సి ఉంటుందని ప్రాథమిక అధ్యయనం తేల్చింది. అంటే.. రైల్వే పట్టాలు వేయడం కంటే ముందుగా కొండలను తొలిచి సొరంగాలు నిర్మించాలి. లోతైన లోయలపై భారీ వంతెనలు వేయాలి. ఎత్తుల్లో భారీ తేడాలను అధిగమించాలి. దీనికితోడు ఈ ప్రాంతం భూకంపాలు, కొండచరియలు, రాళ్లు విరిగిపడటం, మట్టి జారిపోవడం వంటి ప్రమాదాలకు లోనయ్యే ప్రాంతం. ప్రాజెక్టుపై 2018లో నిర్వహించిన ప్రాథమిక అధ్యయనం కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. భౌగోళిక పరిస్థితులు, ఇంజినీరింగ్ సవాళ్లు ఈ రైల్వేకు అతిపెద్ద అడ్డంకులని పేర్కొంది. అప్పట్లో సుమారు 2.75 బిలియన్ డాలర్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు.

### ఏళ్లుగా సాగుతున్న అధ్యయనాలు

చైనా-నేపాల్ రైల్వే ఆలోచన కొత్తదేమీ కాదు. 2016లో ఈ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. 2018లో బీఆర్ఐలో భాగమైంది.



2019లో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ నేపాల్ పర్యటన సందర్భంగా ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయడానికి ఇరుదేశాలు అంగీకరించాయి. అయితే ఇంతవరకు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. 2022లో పూర్తిస్థాయి సాధ్యాసాధ్యాల అధ్యయనం మొదలైంది. మార్గం, సొరంగాలు, వంతెనలు, స్టేషన్లు, నిర్మాణ వ్యయం, భౌగోళిక పరిస్థితులు వంటి అంశాలపై చైనా సాంకేతిక బృందం పరిశీలనలు చేసింది. తుది నివేదిక ఆధారంగానే ప్రాజెక్టు ముందుకు వెళ్తుందా లేదా? అనేది తేలనుంది.

### ఇంతలోనే భారీ విపత్తు

ఇలాంటి సమయంలోనే ఆగస్టు 26న హిమనదం(గ్లేసియర్) కూలిపోవడంతో భారీగా మంచు, రాళ్లు, మట్టి నీటితో కలిసి దిగువకు దూసుకొచ్చాయి. నేపాల్‌లోని రసువా ప్రాంతంలో భారీ విధ్వంసం జరిగింది. ఆ వరద చైనా వైపు గ్యిరాంగ్ వరకు చేరింది. కీలకమైన సరిహద్దు కేంద్రం పూర్తిగా ధ్వంసమైంది. ఐదు అంతస్తుల కస్టమ్స్ భవనం కూడా ఆనవాళ్లు లేకుండా పోయింది. తాజా లెక్కల ప్రకారం నేపాల్‌లో 1,300 మందికి పైగా మరణించగా, వేలాది మంది గల్లంతయ్యారు. చైనా వైపు గ్యిరాంగ్‌లో 43 మంది మృతి చెందగా, 519 మంది గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. ఈ విధ్వంసం ఇప్పుడు రైల్వే ప్రాజెక్టుపై కొత్త ఆలోచనలకు కారణమవుతోంది. ఒక భారీ వరదతోనే రహదారులు, వంతెనలు, సరిహద్దు మౌలిక వసతులు ఇలా ధ్వంసమైతే.. ఇదే భూభాగంలో నిర్మించబోయే రైల్వే సొరంగాలు, వంతెనలు భవిష్యత్తులో ఇలాంటి విపత్తులను ఎలా తట్టుకుంటాయి? అనేదే అసలు ప్రశ్న.

### రైల్వే కంటే ముందు..

తాజా విపత్తు నేపథ్యంలో ప్రాజెక్టు మార్గాన్ని మరోసారి పరిశీలించాల్సిన అవసరం కనిపిస్తోంది. హిమనదాల కదలికలు, వరదల ప్రవాహ మార్గాలు, భూకంప ముప్పు, కొండచరియలు విరిగిపడే ప్రాంతాలు వంటి అంశాలపై మరింత లోతైన అధ్యయనాలు అవసరం. అలాగే భవిష్యత్తులో ఇలాంటి విపత్తులు సంభవిస్తే రైల్వేకు నష్టం జరగకుండా ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, రక్షణ నిర్మాణాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. మరోవైపు గ్యిరాంగ్ ప్రాంతం చైనా-నేపాల్ వాణిజ్యానికి కీలకమైన మార్గం. తాజా విపత్తుతో ఆ ప్రాంతాన్ని పునర్నిర్మించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో రైల్వే నిర్మాణానికి ముందే అక్కడి మౌలిక వసతులను ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేలా మార్చాల్సిన అవసరం కూడా కనిపిస్తోంది.

### బీఆర్ఐ అటకెక్కినట్లేనా?

అయితే తాజా వరదలతో చైనా బీఆర్ఐ మొత్తం ఆగిపోయిందని చెప్పలేం. కానీ చైనా-నేపాల్ అనుసంధానానికి కీలకంగా భావిస్తున్న ఈ రైల్వే ప్రాజెక్టుకు మాత్రం ప్రకృతి పెద్ద పరీక్ష పెట్టింది. నిర్మాణం ఇంకా మొదలుకాకపోవడం ఒక రకంగా ప్రాజెక్టుకు అవకాశం కూడా. ఇప్పుడు ఎదురైన విపత్తు నుంచి పాఠాలు నేర్చుకుని మార్గం, డిజైన్, భద్రతా ప్రమాణాలను మార్చుకునే అవకాశం చైనాకు ఉంది. హిమాలయాల్లో బీఆర్ఐ రైల్వేను ముందుకు తీసుకెళ్లడం అనుకున్నంత సులభం కాదని తాజా ప్రకృతి విపత్తు గట్టిగా చాటిచెబుతోంది. ఈ ప్రాజెక్టు మరింత ఆలస్యమవుతుందా? మార్గంలో మార్పులు వస్తాయా? లేదంటే ప్రకృతి సవాళ్లను అధిగమించేలా భారీ ఇంజినీరింగ్ పరిష్కారాలతో చైనా ముందుకెళు ్తుందా? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# విశ్వ వీక్షణకు మూడో కన్ను!

విశ్వరహస్యాలను ఛేదించేందుకు మరో మహా ప్రయత్నం మొదలు కానుంది! హబుల్, జేమ్స్ వెబ్ టెలిస్కోపులకు వందరెట్లు ఎక్కువ ప్రాంతాన్ని చూడగల టెలిస్కోపు ప్రయోగానికి నాసా, స్పేస్‌ఎక్స్‌లు సిద్ధమవుతుండటం దీనికి కారణం. అన్నీ సవ్యంగా సాగితే నేడు అమెరికాలోని ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి స్పేస్--ఎక్స్ ఫాల్కన్ హెవీ రాకెట్‌పై ఈ టెలిస్కోపు భూమికి 15 లక్షల కిలోమీటర్ల దూరానికి పయనం కానుంది. లగ్రాంజ్ పాయింట్--2గా పిలిచే చోటు నుంచి విశ్వంపై ఓ కన్నేయనుంది ఈ టెలిస్కోపు. ఈ ప్రాంతంలో సూర్యుడు, భూముల గురుత్వ శక్తి దాదాపు సమానంగా ఉండటం వల్ల టెలిస్కోపు స్థిరంగా ఒకే చోటులో ఉండగలదు. కెన్నెడీ స్పేస్ సెంటర్‌లోని 39ఏ లాంచ్ కాంప్లెక్స్‌లో ఆదివారం ఉదయం 7.26 గంటలకు జరగనున్న ఈ ప్రయోగానికి సన్నాహకాలు జోరుగా సాగుతున్నాయి. నాసా మొట్టమొదటి ప్రధాన ఖగోళ శాస్త్రవేత్త 'నాన్సీ గ్రేస్ రోమన్'పేరు ఈ టెలిస్కోపునకు పెట్టారు. 'మదర్ ఆఫ్ హబుల్'గా నాన్సీ గ్రేస్ రోమన్‌కు పేరు. విశాల విశ్వం రహస్యాలను ఛేదించేందుకు నాసా ఉపయోగిస్తున్న టెలిస్కోపుల్లో నాన్సీ గ్రేస్ రోమన్ మూడోది. హబుల్ టెలిస్కోపు సుమారు 36 ఏళ్లుగా భూమికి 500 కిలోమీటర్ల ఎత్తులోంచి విశ్వ గవాక్షంగా పనిచేస్తోంది. సుమారు 2.4 మీటర్ల వెడల్పుతో ఉన్న దర్పణం (లెన్స్)తో సుదూర పాలపుంతలు, నక్షత్ర మండలాలు (నెబ్యులే), గ్రహాలను దృశ్య, పరారుణ కాంతుల్లో చూస్తూ ఫొటోలు పంపుతోంది. నాసా 2021లో ప్రయోగించిన జేమ్స్ వెబ్ టెలిస్కోపు భూమి నుంచి 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని లగ్రాంజ్ పాయింట్--2 నుంచి విశ్వం ఏర్పడిన తొలినాళ్ల నాటి పాలపుంతలు, సౌర కుటుంబానికి ఆవల ఉన్న గ్రహాలు (ఎక్సోప్లానెట్లు), వాటి వాతావరణాల సమాచారాన్ని సేకరిస్తోంది. తాజాగా ప్రయోగిస్తున్న నాన్సీ గ్రేస్ రోమన్ టెలిస్కోపు దృశ్యకాంతితోపాటు పరారుణ కాంతిలోనూ విశ్వాన్ని చూడగలదు. హబుల్, జేమ్స్ వెబ్‌లతో పోలిస్తే ఇది వంద రెట్లు ఎక్కువ ప్రాంతాన్ని చూడగలదు. ఎక్సోప్లానెట్ల లెక్కలు, కృష్ణ శక్తి, కృష్ణ పదార్థం (డార్క్ ఎనర్జీ, డార్క్ మ్యాటర్) రహస్యాలను తేల్చడం దీని లక్ష్యాల్లో కొన్ని.



### ప్రయోగ లక్ష్యాలు

కృష్ణ పదార్థం, విశ్వ వ్యాపనానికి కారణమైన కృష్ణ శక్తిపై పరిశీలన (మహా విస్ఫోటం తరువాత విశ్వం అంతకంతకూ విస్తరిస్తోంది. దీన్నే విశ్వవ్యాపనం అంటాం)

ఎక్సోప్లానెట్ల లెక్కలు, చిత్రాలు.

వందల కోట్ల పాలపుంతలను గుర్తించి విశ్వం ఆకారానికి ఒక రూపు?

### ప్రధాన పరికరాలు

**1. వైడ్ ఫీల్డ్ ఇన్‌స్ట్రుమెంట్**

300 మెగాపిక్సెల్ల డిజిటల్ కెమెరాలా పనిచేస్తుంది ఇది. హబుల్ కంటే వందరెట్లు ఎక్కువ ప్రాంతాన్ని చూసేందుకు అవకాశం కలి?పస్తుంది. అదే సమయంలో రెజల్యూషన్‌లో పెద్ద మార్పు ఉండదు. పాలపుంతల సర్వేకు, కృష్ణ శక్తి, వందలకోట్ల నక్షత్రాలు, పాలపుంతల అధ్యయనానికి ఉపయోగిస్తారు.

**2. కరోనాగ్రాఫ్ ఇన్‌స్ట్రుమెంట్**

బలహీనమైన కాంతితో ప్రకాశించే ఎక్సోప్లానెట్ల ఫొటోలు తీసే సమయంలో నక్షత్ర కాంతిని నిరోధిస్తుంది. ఎక్సోప్లానెట్లపైన వాతావరణాన్ని, వెలుతురు కారణంగా కనిపించని గ్రహాలను గుర్తించేందుకూ సాయపడుతుంది.

## మచిలీపట్నం ఆర్టీసీ బస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డిపిటిఓ



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ :మచిలీపట్నం ఆర్టీసీ బస్ స్టేషన్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కృష్ణా జిల్లా ప్రజా రవాణా అధికారి కొడమంచిలి వెంకటేశ్వర్లు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.బస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించిన ఆయన, పరిసరాలను, ప్లాట్ ఫాంలను



నిరంతరం శుభ్రం చేస్తూ ప్రయాణీకులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని ఇన్ ఛార్జ్ డిపో మేనేజర్ పి.వి.డి. జేమ్స్ ను ఆదేశించారు. బస్ స్టేషన్ లోని ఫ్యాన్లు, లైట్లు, ఆర్.ఓ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ లను పరిశీలించి సూచనలు చేశారు.స్టాల్స్ ను తనిఖీ చేసి ఎం.ఆర్.పి కంటే ఎక్కువ ధరలకు వస్తువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని నిర్వాహకులను హెచ్చరించారు. కంట్రోల్ చార్ట్ పరిశీలించి బస్సుల రాకపోకల సమయాలను తనిఖీ చేశారు. విచారణ కౌంటరు వద్ద సిబ్బంది ప్రయాణీకులకు మర్యాదపూర్వకంగా సమాచారం ఇవ్వాలని, ప్రతి బస్సును మైక్ ద్వారా తప్పనిసరిగా అనౌన్స్మెంట్ చేయాలని, "స్వచ్ఛ ఆంధ్రా - స్వస్థ ఆంధ్రా" పై అవగాహన కల్పించాలని సూచించారు.బస్ స్టేషన్ పరిసరాల్లో ప్రతి ప్లాట్ ఫాం వద్ద తడి, పొడి చెత్త డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయాలని, ప్రయాణీకులు వ్యర్థాలను డస్ట్ బిన్ లోనే వేసి పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. టాయిలెట్స్ ను పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, దుర్వాసన లేకుండా ఫినాయిల్ పిచికారీ చేయాలని, ఫిర్యాదులు వస్తే సంబంధితులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కండక్టర్లు, డ్రైవర్లు పూర్తి సమయ పాలన పాటించాలని సూచించారు.

## ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యాపారవేత్తను తయారు చేయడమే లక్ష్యం

ఉద్యోగం కోసం ఎదురుచూడొద్దు..
ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలి
ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఉద్యోగదాతలుగా ఎదగాలి.
ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజి పిలుపు






మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యాపారవేత్తను తీర్చిదిద్దడం ద్వారా ఉద్యోగార్థులను ఉద్యోగదాతలుగా మార్చడమే 'వన్ ఫ్యామిలీ -- వన్ ఎంట్రప్రెన్యూర్' కార్యక్రమం ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అన్నారు.సోమవారం జిల్లా యంత్రాంగం, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో కృష్ణా విశ్వవిద్యాలయంలోని అల్లూరి సీతారామరాజు ఆడిటోరియంలో 'ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యాపారవేత్త -- ఎంఎస్ఎంఈ గ్రోత్' అంశంపై ఒకరోజు కార్యశాలను నిర్వహించారు. జిల్లాలో ఇప్పటికే వ్యాపారం నిర్వహిస్తున్నవారితో పాటు కొత్తగా వ్యాపారం ప్రారంభించాలనుకునే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.కృష్ణా జిల్లాతో పాటు హైదరాబాద్, కడప, కర్నూలు, తిరుపతి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, గుంటూరు తదితర జిల్లాల నుంచి పారిశ్రామికవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వాల్‌మార్ట్ వృద్ధి, మెటా (వాట్సాప్), అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులు వ్యాపారాభివృద్ధి, డిజిటల్ మార్కెటింగ్, మార్కెట్ లింకేజీలపై శిక్షణ అందించారు. బ్యాంకర్లు, తపాలా శాఖ ప్రతినిధులు తమ శాఖల ద్వారా అందుబాటులో ఉన్న సేవలు, అవకాశాలను వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యాపార రంగంలో విజయవంతమైన వారికి ఒక మంచి పరిచయం, ఒక ఆలోచన లేదా ఒక అవకాశం జీవితాన్ని మార్చగలదని అన్నారు. ఈ కార్యశాల ద్వారా ఔత్సాహికులకు అలాంటి పరిచయాలు, కొత్త ఆలోచనలు, వ్యాపార అవకాశాలు లభించాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి ఊహించిన దానికంటే అధిక సంఖ్యలో హాజరైనందుకు ధన్యవాదాలు



తెలిపారు.ఒక వ్యాపారం అభివృద్ధి చెందితే దాని ద్వారా పలువురికి ఉపాధి లభిస్తుందని, వారి ఆదాయం పెరిగి ఇతర రంగాల్లో ఖర్చు చేయడం ద్వారా మరిన్ని వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయని కలెక్టర్ వివరించారు. ఉత్పత్తి, పెట్టుబడి, మార్కెటింగ్ అంశాలను సమర్థవంతంగా నిర్వహించడం విజయవంతమైన వ్యాపారానికి కీలకమని చెప్పారు.ప్రముఖ పారిశ్రామికవేత్త ధీరూభాయ్ అంబానీ విజయగాథను ప్రస్తావిస్తూ, పరిమిత వనరులతో ప్రారంభించిన ఆయన సవాళ్లను అవకాశాలుగా మలుచుకుని వ్యాపార రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు. అలాగే సైకిల్ ప్యూర్ అగరబత్తి సంస్థ అధినేత ఎన్. రంగారావు, కమానీ ట్యూబ్స్ సంస్థ ఛైర్‌పర్సన్ కల్పనా సరోజ్ వంటి పారిశ్రామిక దిగ్గజాల విజయగాథలు ఔత్సాహికులకు స్ఫూర్తిదాయకమని అన్నారు.ప్రస్తుతం ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు అనేక రకాలుగా సహకరిస్తోందని, పీఎంఈజీపి, పీఎంఎఫ్ఎంఈ వంటి పథకాల ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలు, శిక్షణ, సాంకేతిక సహాయం వంటి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన లేకపోవడం వల్ల ఏర్పడుతున్న అంతరాన్ని తొలగించేందుకే ఈ కార్యశాలను నిర్వహించినట్లు చెప్పారు.కొత్తగా వ్యాపారం ప్రారంభించాలనుకునే వారు ముందుకు వస్తే ప్రాజెక్టు ప్రతిపాదనలు రూపొందించడం నుంచి రుణ సదుపాయం పొందే వరకు జిల్లా పరిశ్రమల శాఖ, సాంకేతిక బృందం సహకారం అందిస్తాయని హామీ ఇచ్చారు. అలాగే స్థానిక పారిశ్రామికవేత్తల ఉత్పత్తులను పెద్ద సంస్థలు, కొనుగోలుదారులతో అనుసంధానం చేసేందుకు అవసరమైన సమావేశాలు ఏర్పాటు చేయడంలో జిల్లా యంత్రాంగం సహకరిస్తుందని తెలిపారు.వ్యాపారంలో నెట్‌వర్కింగ్, సరైన పరిచయాలు, మార్కెట్ లింకేజీలు ఎంతో కీలకమని, ఔత్సాహికులకు అవసరమైన సంస్థల ప్రతినిధులతో మళ్లీ అనుసంధానం చేసేందుకు కూడా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు.కార్యశాలలో పాల్గొన్న పారిశ్రామికవేత్తలు మాట్లాడుతూ, వ్యాపార నిర్వహణ, ప్రభుత్వ పథకాలు, మార్కెటింగ్, రుణ సదుపాయాలు, మార్కెట్ లింకేజీలపై విలువైన అవగాహన లభించిందని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా యంత్రాంగానికి, కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఎంఎస్ఎమ్ఈ ఈడి ఏ సుధాకర్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం కే జోగారావు, తపాల శాఖ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇండియా ఎస్ఎంఈ పార్ట్నర్ నాగేశ్వరరావు, కృష్ణా విశ్వవిద్యాలయం ఉప కులపతి కూన రామ్ జీ, డిఆర్డిఏ, మెప్మా పీడీలు హరిహరనాథ్, సాయిబాబు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ బాబ్జి, లీడ్ బ్యాంక్ మేనేజర్ సి రవీంద్రారెడ్డి, ఉద్యాన శాఖ అధికారిణి జె జ్యోతి, వివిధ కంపెనీల ప్రతినిధులు ట్రైనర్లు, పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి......
## జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్





మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశపు మందిరంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక--మీకోసం' కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి అర్జీలు సమర్పించారు. ఈ మేరకు ఆయన డిఆర్ఓ కే శ్రీధర్ రెడ్డి, కె ఆర్ ఆర్ సి ఎస్డిసి పి నీలకంతేశ్వరరెడ్డి, బందరు డిఎస్పి ఏ శ్రీనివాసరావుతో కలిసి అర్జీలు స్వీకరించారు.అర్జీలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యల వివరాలను తెలుసుకున్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా, అర్జీలపై తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు సంబంధిత అర్జీదారులకు తెలియజేయాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి, వైసిపి వల్ల ఆంధ్రప్రదేశ్ కు ఉపయోగం లేదు

మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి



విజయవాడ, సెప్టెంబర్ 7, శ్రీవార్త న్యూస్:టిడిపి వైసిపి పార్టీల వల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. విజయవాడ లెమన్ ట్రీ హోటల్ నందు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం అయినా ప్రస్తుత ప్రభుత్వం అయినా అగ్రికల్చరల్ మార్కెటింగ్ కమిటీలను సక్రమంగా నిర్వహించక రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా ప్రజలను దోచుకునే విధంగా వాడుకుంటున్నారని, సాగునీటి సమస్య పరిష్కరించకపోతే వ్యవసాయం దెబ్బతింటుందని, దీనికి థర్డ్ ఆల్టర్నేటివ్ పొలిటికల్ పార్టీగా తాము స్థిరమైన పరిష్కారం చూపుతామని, ప్రస్తుతం ఉన్న అవుట్ డేటెడ్ కోర్సులను తీసేసి మాన్యుఫ్యాక్చరింగ్ రంగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా పరిశ్రమలకు అవసరమైన కొత్త కోర్సులను రాష్ట్రంలో ప్రవేశపెట్టి ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఉపాధ్యాయులపై ఓవర్ వర్క్ భారం తగ్గించి వారిని సెన్సస్, జనాభా లెక్కలు, ఎలక్షన్ డ్యూటీలకు వాడకుండా చదువు చెప్పడం వరకే పరిమితం చేయాలని, ఖూజ మరియు ఘూరాజ లో జరిగాయని ఆరోపణలు వస్తున్న స్కాములపై గత ప్రభుత్వ ఘూరాజ ఆరోపణలు, ప్రస్తుత ప్రభుత్వ ఖూజ ఆరోపణలు రెండింటిపైనా జడ్జి ఎంక్వైరీ జరిపి తప్పు చేసిన వారిని శిక్షించాలని, దీనికి శాశ్వత పరిష్కారంగా ఖూజ, ఘూరాజ తరహాలో ఆంధ్రప్రదేశ్ టీచింగ్ సర్వీస్ కమిషన్ ఏర్పాటు చేసి కలెక్టర్లకు అధికారాలు ఇచ్చి దొంగ స్పోర్ట్స్ సర్టిఫికెట్లతో కావాల్సిన వారిని రిక్రూట్ చేసుకునే విధానాన్ని రద్దు చేసి రిటెన్ టెస్ట్, ఇంటర్వ్యూ పాస్ అయితేనే ఉద్యోగం ఇచ్చే విధానం తీసుకువస్తామని, 2014, 2019 లో చంద్రబాబు ఇస్తామన్న నిరుద్యోగ భృతి ఇప్పుడు గాలికి వదిలేసారని, తాము అధికారంలోకి వస్తే ఉత్తి హామీలు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన గ్రాడ్యుయేట్ బ్రిడ్జ్ అలవెన్స్ పేరుతో యూనివర్సిటీ నుండి బయటకు వచ్చిన ప్రతి గ్రాడ్యుయేట్ కు 3 నుండి 5 సంవత్సరాల వరకు అలవెన్స్ ఇచ్చి ఉపాధి కల్పిస్తామని, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ బడులను బలహీనపరచి నారాయణ, చైతన్య వంటి ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహిస్తోందని, చంద్రబాబు 16 ఏళ్ల పాలనలో ఎన్నో ప్రభుత్వ బడులను మూసివేశారని, ప్రశ్నాపత్రాలు ప్రైవేట్ సంస్థలకు ముందే ఎలా లీక్ అవుతున్నాయని, తాము అధికారంలోకి వస్తే ప్రభుత్వ బడులకు పూర్తి స్వేచ్ఛ, అభివృద్ధి కల్పిస్తామని, ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్, ప్రతి పొలానికి సాగునీరు, తాగునీరు, ఎకరానికి ఏడాదికి రెండు పంటలు, లోన్ యాప్ ల అరికట్టడం, అధిక ధరల నియంత్రణ చేస్తామని, యువతే తమ పార్టీకి ప్రాణమని, ఆరు నెలలు, సంవత్సరం తర్వాత ఎంతమంది సీనియర్లు, యువత తమ పార్టీ వైపు వస్తున్నారో చూస్తారని, తదుపరి ప్రెస్ మీట్ లు అనంతపూర్, విశాఖపట్నం, తిరుపతిలో నిర్వహించి ఆ తర్వాత కాంక్లేవ్ లో పార్టీ జెండా, అజెండా, పేరును ప్రకటిస్తామని విజయ్ సాయి తెలిపారు.

## క్రిస్టియన్ శ్మశాన వాటికల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

కలెక్టర్‌కు ఆర్టీఐ కార్యకర్త జంపాన శ్రీనివాస గౌడ్,ఫిర్యాదు



కృష్ణాజిల్లా శ్రీ వార్త న్యూస్ :జిల్లాలోని క్రిస్టియన్ కమ్యూనిటీకి చెందిన శ్మశాన వాటికలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వ మెమోను అమలు చేయాలంటూ కృష్ణాజిల్లా కలెక్టర్ కు పి.జి.ఆర్.ఎస్. లో ఫిర్యాదు చేశారు.మైనార్టీ వెల్ఫేర్ ఐసిఎం.11డిపార్ట్మెంట్ మెమో నెంబర్ 4577/ఐ సి ఎం.11/ఎ2/2012-2, డేట్.05.03.2013 ప్రకారం జిల్లాలోని క్రిస్టియన్ శ్మశాన వాటికల అభివృద్ధికి ఆర్థిక సహకారం అందించేందుకు మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు విచారణ జరిపి క్రమశిక్షణ చర్యలు తీసుకోగలందులకు కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీకి పి.జి.ఆర్.ఎస్. లో ఆర్.టి.ఐ కార్యకర్తలు జంపాన శ్రీనివాస గౌడ్, బేతపూడి జోగేశ్వరరావు ఫిర్యాదు చేయడం జరిగింది.జిల్లాలోని క్రిస్టియన్ కమ్యూనిటీకి చెందిన స్మశాన వాటికలను అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయాలని వారు తమ ఫిర్యాదులో కోరారు. ఈ కార్యక్రమంలో జె సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## పెదతుమ్మిడిలో చెరువుల అక్రమాల పై ఫిర్యాదు




బంటుమిల్లి శ్రీవార్త న్యూస్:మండలంలోని పెదతుమ్మిడి పంచాయతీ పరిధిలో చెరువుల అక్రమాలపై మండల బిజెపి అధ్యక్షులు జల్లూరి కిరణ్ గుప్తా, బీజేపీ సీనియర్ నాయకులు మురారి వెంకటేశ్వరావు మండల అధికారులకు ఫిర్యాదు చేశారు.ప్రజల సమస్యలపై పోరాడటానికి భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనతా వారధి కార్యక్రమంలో భాగంగా సోమవారం బంటుమిల్లి మండలంలో పెదతుమ్మిడి గ్రామంలో రెండు సమస్యలను తీసుకుని ఒకటి బంటుమిల్లి ఎంపీడీవో మరి ఒకటి బంటుమిల్లి తహసిల్దార్ కు అందజేశారు. పెదతుమ్మిడి గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న చెరువుల ఆక్రమణల విషయం గురించి మరియు వాటి నుండి వచ్చే లీజు వసూళ్లు సక్రమంగా జరగడం లేదని దీనిపై విచారణ జరిపి ప్రజాధనాన్ని కాపాడాలని అన్నారు. సచివాలయంలో సిబ్బంది సరిగా లేనందు వల్ల గ్రామస్తులు పక్క గ్రామాల్లో ఉన్న సచివాలయాల్లోకి వెళ్లి ఇబ్బందులు పడుతున్నారని సమస్య అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సత్వరం చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లగా సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ఫిర్యాదుదారులు తెలిపారు.

## కింగ్ ఇరానీ చాయ్ నూతన ప్రారంభోత్సవం






నందిగామ, సెప్టెంబర్ 7, శ్రీవార్త న్యూస్: పట్టణంలోని నేషనల్ హైవే పక్కన, కింగ్ దాబా సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన కింగ్ ఇరానీ చాయ్ కేంద్రాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు.నందిగామ పట్టణ సీఐ పి. శ్రీను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా కింగ్ దాబా యాజమాన్యం షేక్ మహబూబ్, ఆయన కుమార్తె జోహారకు సీఐ పి. శ్రీను శుభాకాంక్షలు తెలిపారు. నూతన వ్యాపార సంస్థ ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు..ప్రారంభోత్సవ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులు పాల్గొని నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

## గణేష్ మండపాలకు ఆన్‌లైన్ సింగిల్ విండో ద్వారా సత్వర అనుమతులు ... ....
## ఆర్ పేట మచిలీపట్నం రూరల్ సర్కిల్

సీఐ కే .ఏసుబాబు




మచిలీపట్నం.శ్రీవార్త న్యూస్ :మచిలీపట్నం,బందరు రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు గణేష్ మండపాల ఏర్పాటుకు ఆన్‌లైన్ సింగిల్ విండో విధానం ద్వారా సత్వర అనుమతులు మంజూరు చేస్తున్నట్లు ఆర్.పేట మచిలీపట్నం రూరల్ సర్కిల్ సీఐ కె. ఏసుబాబు తెలిపారు.మతసామరస్యం, శాంతి భద్రతల పరిరక్షణే తమ ప్రథమ ప్రాధాన్యమని పేర్కొన్న ఆయన, మండప నిర్వాహకులు వివిధ ప్రభుత్వ శాఖల చుట్టూ తిరగకుండా పోలీస్, అగ్నిమాపక, మున్సిపల్, విద్యుత్, రెవెన్యూ విభాగాల అనుమతులను ఆన్‌లైన్ ద్వారా సులభంగా పొందవచ్చని వివరించారు.ప్రతి మండపాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, రహదారికి దూరం, ప్రజల రాకపోకలు, అత్యవసర వాహనాలకు మార్గం, విద్యుత్ వైరింగ్, అగ్నిమాపక భద్రతలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే అనుమతులు ఇస్తామని స్పష్టం చేశారు.నాణ్యమైన విద్యుత్ వైరింగ్, సురక్షిత జనరేటర్లు, ఫైర్ సేఫ్టీ పరికరాలు, సీసీటీవీలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, ట్రాఫిక్‌కు, ఆసుపత్రులు, పాఠశాలలకు ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు. నిమజ్జన ఊరేగింపు మార్గాలు, తేదీ, సమయాన్ని ముందుగానే పోలీసులకు తెలియజేయాలన్నారు.ఉత్సవాల సందర్భంగా కుల, మత సామరస్యానికి భంగం కలగకుండా సంయమనంతో వ్యవహరించాలని, సోషల్ మీడియాలో పుకార్లు, వివాదాస్పద పోస్టులు ప్రచారం చేయవద్దని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీ ఐ కే ఏసుబాబు హెచ్చరించారు.

## నూతన పింఛన్ల దరఖాస్తుల ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి ...కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ :ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద నూతన పింఛన్ల దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, అర్హత నిర్ధారణ ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలు, నిర్దేశిత కాలపరిమితి ప్రకారం పూర్తి చేయాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.సోమవారం ఎంపీడీవోలు, డీఎల్‌డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, పీడీ-డీఆర్డీఏ లతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ప్రభుత్వ మెమో నెంబర్ 3407491/ఆర్డీ.2026, తేదీ 06.09.2026 ప్రకారం స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల ద్వారా దరఖాస్తులు స్వీకరించి, ఆన్‌లైన్‌లో నమోదు, ఈ కే వై సీ ధృవీకరణ చేపట్టాలని సూచించారు. ప్రాథమిక పరిశీలన, ఇప్పటికే ఉన్న పింఛనుదారుల డేటాబేస్ తో ధృవీకరణ, క్షేత్రస్థాయిలో భౌతిక పరిశీలన అనంతరం ఎంపీడీవో/మున్సిపల్ కమిషనర్లు అర్హతను నిర్ణయించి సిఫార్సు చేయాలని, వారు నేరుగా మంజూరు చేయరాదని స్పష్టం చేశారు.

**ప్రభుత్వం నిర్దేశించిన గడువు:**

సెప్టెంబర్ 7-16:లి దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్ నమోదు, ఈ కే వై సీ 7 పని దినాలుసెప్టెంబర్ 17-21: సాధారణ అర్హత పరిశీలన - 3 రోజులుసెప్టెంబర్ 22-24:లి భౌతిక పరిశీలన, అర్హత నిర్ధారణ, సిఫార్సు - 3 రోజులుసెప్టెంబర్ 25-26:లి బడ్జెట్ ప్రతిపాదనలు, ప్రభుత్వ ఆమోదం - 2 రోజులుదరఖాస్తుదారులతో మర్యాదపూర్వకంగా, సహాయక దృక్పథంతో వ్యవహరించాలని, ప్రక్రియ పారదర్శకంగా, ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని, అనర్హులకు కారణాలు స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## స్వరూపరాణి కుటుంబానికి న్యాయం చేయాలి
## యాజమాన్యం హామీతో నిరాహార దీక్ష విరమణ

హామీతో దీక్ష విరమించిన రమేష్ పవార్, కుటుంబ సభ్యులు

న్యాయం జరగకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం



నందిగామ సెప్టెంబర్ 7 శ్రీవార్త న్యూస్ : శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో ఉపాధ్యాయురాలిగా పనిచేసిన కొత్త స్వరూపరాణి 2024లో పాఠశాల క్యాంపెయినింగ్ కార్యక్రమంలో తీవ్ర ఎండకు గురై అస్వస్థతతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆ సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని యాజమాన్యం హామీ ఇచ్చినా, ఇప్పటివరకు అమలు కాలేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.స్వరూపరాణికి ఇద్దరు కుమార్తెలు ఉండగా, వారి విద్యా, కుటుంబ బాధ్యతలకు భరోసా కల్పించాలని కోరుతూ పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ పవారి సోమవారం రైతుపేటలోని పాఠశాల వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. విషయం తెలుసుకున్న పాఠశాల యాజమాన్య ప్రతినిధులు సాయంత్రం దీక్షా శిబిరాన్ని సందర్శించి, ఈ నెల 11వ తేదీన కుటుంబ సమస్యకు పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో ప్రిన్సిపల్ రమేష్ పవారి , స్వరూపరాణి కుటుంబ సభ్యులు దీక్షను విరమించారు.ఈ నెల 11న హామీ అమలు చేసి న్యాయం చేయకపోతే పలు సంఘాలతో కలిసి శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఎదుట పెద్దఎత్తున ధర్నాలు, నిరాహార దీక్ష చేపడతామని రమేష్ పవారి హెచ్చరించారు.

Pulisher,Owner and Editor kureti satish, printed by Teja cards and stationery ground floor 26-25-2durgi vari veedhi,opp Inox theater Gandhi nagar Vijayawada ,Andra Pradesh 520003.PRGS Nembar: APTEL/26/A4813, Editor: kureti satish,cell number:9866640784,H. No:21-651a,near Suvarna Kalyana mandapam,parasupeta machilipatnam Krishna Distric, Andra Pradesh.521001